




# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :144 18 శనివారం, ఏప్రిల్ 2026 పేజీలు : 12 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari


## రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్ములా

- ఉత్తరాది, దక్షిణాది పేరుతో విషం చిమ్ముతున్నారు
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి



న్యూఢిలలీ,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గకుండా డీలిమిటేషన్ పక్రియ జరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కొత్త నాయకత్వానికి అవకాశం వస్తుందని ప్రతిపక్షాలు డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని రాష్ట్రాలకు సమానంగా సీట్ల పెంపు నిర్ణయం తీసుకుంటే.. తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని మండిపడ్డారు. ...మిగతా 2 లో...



## తేజస్వీ వ్యాఖ్యలను తొలగించేలా చేయండి

- కిషన్ రెడ్డిని కోరిన మంత్రి పొన్నం
- లోక్‌సభలో మాట్లాడిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోలేం
- మంత్రి పొన్నం లేఖపై డిజిపి శివధర్ రెడ్డి స్పష్టీకరణ

2 లో

## కాళేశ్వరంపై ఎలాంటి దురుద్దేశ్యం లేదు

- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ జైన్‌తో చర్చించాం
- వానాకాలం లోగానే సాయిల్ టెస్టింగ్ పూర్తి
- 20న సిఎం రేవంత్ మేడిగడ్డను పరిశీలిస్తారు
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

న్యూఢిల్లీ,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డికి, తమ ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్‌తో కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు, పునరుద్ధరణపై చర్చించామని తెలిపారు. గోదావరి వరదలు వచ్చేలోగా సాయిల్ టెస్టింగ్, డిజైన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంపై కేసీఆర్ హయాంలో చేసిన పొరపాటు తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరాన్ని నిర్మించారని, అది కూలిపోయిందని అన్నారు. కాళేశ్వరంపై దాదాపు రూ.97 వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి ఆ ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు.

...మిగతా 2 లో...





## సిగాచీ బాధితులను నట్టేట ముంచారు

- కోటి పరిహారం హామీ ఇచ్చి మరచిన సీఎం
- మరోమారు మండిపడ్డ హరీష్ రావు

2 లో

## పదేళ్లు అధికారంలో ప్రజలను ఎందుకు కలవలేదు

- ఇప్పుడే పాదయాత్ర చేయాలని ఎందుకనో
- కెటిఆర్‌పై విమర్శలు గుప్పించిన కవిత
- ప్రజాసమస్యలు పరిష్కరించే వరకు ప్రభుత్వాన్ని నిదీస్తాం
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



హైదరాబాద్,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉందని..

...మిగతా 2 లో...

## శాస్త్రిపురం ప్లై ఓవర్ ప్రారంభం

- ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)



హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలక అడుగుపడింది. నగరంలో మరో ఆర్‌వోబీ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. శుక్రవారం శాస్త్రిపురం రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ ప్లై ఓవర్ నిర్మాణానికి జీహెచ్‌ఎంసీ 71 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. సుమారు 490 మీటర్ల పొడవుతో, నాలుగు లైన్లలో ప్లై ఓవర్ జీహెచ్‌ఎంసీ నిర్మించింది. జీహెచ్‌ఎంసీ, సౌత్ సెంట్రల్ రైల్వేల సమన్వయంతో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టారు. శాస్త్రిపురం ప్లై ఓవర్ అందుబాటులోకి రావడంతో మైలార్ దేవ్‌పల్లి నుంచి ఫలక్‌నుమా మార్గంలో ప్రయాణం సులభతరం అయింది. జీహెచ్‌ఎంసీ, సౌత్ సెంట్రల్ రైల్వేల సమన్వయంతో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టారు. శాస్త్రిపురం ప్లై ఓవర్ అందుబాటులోకి రావడంతో మైలార్ దేవ్‌పల్లి నుంచి ఫలక్‌నుమా మార్గంలో ప్రయాణం సులభతరం అయింది.



## తేజస్వీ సూర్య మాటల్లో తప్పేముంది

- మంత్రి పొన్నం వ్యాఖ్యలపై బండి మండిపాటు

న్యూఢిల్లీ,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాటలను కాంగ్రెస్ నేతలు ఎందుకు తప్పుబడుతున్నారంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. ...మిగతా 2 లో...

# మనసాక్షిగా మహిళా బిల్లుకు మద్దతు ఇవ్వండి



- మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో పెద్ద అవకాశం
- మహిళలను గౌరవించేందుకు సమిష్టిగా కృషి చేద్దాం

## ఎంపిలకు ప్రధాని మోడీ పిలుపు

న్యూఢిల్లీ,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వాలని ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. పార్లమెంట్ సభ్యులంతా తమ మనస్సాక్షికి అనుగుణంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో గొప్ప అవకాశమని ఆయన కొనియాడారు. మహిళలకు తగిన హక్కులను కల్పించడంలో అందరం సమష్టిగా చరిత్ర సృష్టించాలన్నారు. ఏకాభిప్రాయంతో ఈ సవరణను ఆమోదించాలని, దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఎక్స్ వేదికగా ప్రధాని కోరారు. 'నేను ఎంపీలందరినీ కోరేది ఒక్కటే.. మీ ఇంట్లోని తల్లిని, సోదరిని, కుమార్తెను, భార్యను గుర్తుంచుకుని.. మీ మనస్సాక్షి చెప్పిందే వినండి. దేశ మహిళలకు సాధికారత కల్పించడం అనేది ఒక గొప్ప అవకాశం. వారికి కొత్త అవకాశాలను దూరం చేయకండి. ఈ సవరణ ఏకాభిప్రాయంతో ఆమోదం పొందితే.. దేశంలో మహిళా శక్తి మరింత బలోపేతమవుతుంది. ఫలితంగా.. దేశ ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. రండి.. ఈ రోజు మనమందరం కలిసి చరిత్ర సృష్టిద్దాం' అని మోదీ పిలుపునిచ్చారు. ...మిగతా 2 లో...

## 30లక్షలకు పైగా ధాన్యం సేకరణ చేపట్టండి

- కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వినతి

న్యూఢిల్లీ,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)



2025-26 వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల పార్ బాయిల్డ్ ధ్యానం సేకరించాలని కేంద్రమంత్రికి సిఎం రేవంత్, మంతంరి ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. అలాగే యాసంగి పంట 90 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వివరించారు. ఈ ధాన్యం మొత్తం కొనుగోలు చేసి తెలంగాణ రైతాంగానికి అండగా నిలవాలని కోరారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. ...మిగతా 2 లో...

## ప్రపంచానికి ఇరాన్ శుభవార్త...

2 లో

- హోర్ముజ్ జలసంధి తెరిచి ఉంటుందని ప్రకటన
- ఇరాన్ ప్రకటనతో భారీగా తగ్గిన ఆయిల్ ధరలు

ప్రజావీక్షణం
దినపత్రిక

# మనస్సాక్షిగా మహిళా బిల్లుకు మద్దతు ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి

మహిళలకు వారి హక్కులు ఇచ్చేందుకు సమయం ఆసన్నమైందని అంతక ముందు జరిగిన చర్చ సందర్భంగా మోదీ ప్రసంగించారు. నారీ శక్తి వందన్ అధినియమ్‌కు చేసిన సవరణలపై పార్లమెంటులో సవివరమైన, సుదీర్ఘ రీతిలో చర్చ జరుగుతోందన్నారు. ఇప్పటివరకు జరిగిన చర్చలో సదరు బిల్లుపై ఉన్న అపోహలను తొలగించామని, సభ్యుల సందేహాలన్నిం టినీ నివృతి చేశామని ఆయన తెలిపారు. ఇది చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య అని, దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్‌ను రాజకీయం చేశారని, నిర్ణయాలు తీసుకునే పక్రియలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. ఈ బిల్లు లోక్‌సభలో ఓటింగ్‌కు రానున్న నేపథ్యంలో ఎంపీలంతా సంపూర్ణ మద్దతు ప్రకటించాలని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు మోదీ. సభ్యులు సున్నితంగా వ్యవహరించాలని, 'నారీ శక్తి' మనోభావాలను దెబ్బతీయవద్దని కోరారు.నారీ శక్తి వందన్ అధినియమ్‌కు సవరణలు చేసే విషయంపై పార్లమెంట్‌లోచర్చ జరుగుతోంది. నిన్నరాత్రి ఒంటిగంట వరకు చర్చ నడిచింది. బిల్లుల విషయంలో ఉన్న అపోహలను తొలగించేలా ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. నాలుగు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎన్నో రాజకీయాలు జరిగాయి. దేశ జనాభాలో సగభాగంగా ఉన్నవారు తమ హక్కులను పొందడానికి సమయం ఆసన్నమైంది. స్వాతంత్య్రం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా నిర్ణయాలు తీసుకునే పక్రియలో వారికి ప్రాతినిధ్యం లేకపోవడం సరికాదు. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలకు నా విన్నపం ఒక్కటే. పూర్తి పరిశీలన తర్వాత మహిళా రిజర్వేషన్‌కు అనుకూలంగా నిర్ణయం తీసుకొని ఓటు వేయండి' అని ప్రధాని కోరారు. మహిళా శక్తికి సేవచేయడానికి, వారిని గౌరవించేందుకు ఇదొక అద్భుత అవకాశం. మహిళలకు కొత్త అవకాశాలను దూరం చేయొద్దు. చరిత్ర సృష్టించేందుకు ఈ రోజు మనమంతా ఏకమవుదాం' అని 'ఎక్స్'లో పిలుపునిచ్చారు.

# ప్రపంచానికి ఇరాన్ శుభవార్త...

మొదటిపేజీ తరువాయి

**టెహ్రాన్,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)**

ప్రపంచానికి ఇరాన్ శుభవార్త అందించింది. ర్మ్యాజ్ జలసంధిని తెరిచి ఉంచినట్లు ప్రకటించింది. ఇజ్రాయిల్, లెబనాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ప్రకటనతో ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు అమాంతంగా పడిపోయాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ రవాణాకు కీలకంగా మారిన హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పంద కాలం ముగిసేవరకూ హోర్ముజ్ పూర్తిగా తెరిచి ఉంటుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇరాన్ తాజా ప్రకటనతో.. హోర్ముజ్ జలసంధిలో ఇకపై అన్ని వాణిజ్య నౌకలకు ప్రవేశం ఉంటుంది. అంతర్జాతీయ వాణిజ్య రవాణాకు కీలకమైన ఈ జలమార్గంలో వాణిజ్య నౌకల ప్రయాణాలకు మార్గం సుగమమైంది. ఇరాన్, ఇతర దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపే ఈ జలమార్గంపై.. కొన్ని నెలలుగా వివాదాలు కొనసాగు తున్నప్పటికీ, కాల్పుల విరమణ సమయం ముగిసే వరకూ.. యథావిధిగా వాణిజ్య రవాణా కొనసాగించవచ్చని ఇరాన్ స్పష్టం చేసింది. కాగా.. హోర్ముజ్ జలసంధి ద్వారా రోజుకు సుమారు 20 శాతం ప్రపంచ క్రూడాయిల్ సరఫరా అవుతుందన్న విషయం తెలిసిందే. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నంత వరకు హర్మ్యాజ్ జలసంధి తెరిచే ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. అమెరికా-ఇరాన్ మధ్య శాశ్వత శాంతి ఒప్పందం కుదిరేందుకు లెబనాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ అంగీకారం అంశం దోహదపడే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు హర్మ్యాజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిందని అమెరికా అధ్యక్షుడ డొనాల్డ్ ట్రంప్ కూడా తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. దీంతో పూర్తిస్థాయిలో నౌకల రాకపోకలు కొనసాగను న్నాయని తెలిపారు. ఇరాన్ ప్రకటనతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 8 శాతం మేర క్షీణించి 90 డాలర్లకు చేరింది. డబ్ల్యూటీఐ మే నెల కాంట్రాక్ట్ 9.8 శాతం క్షీణించి బ్యారెల్ ధర 85 డాలర్లకు చేరువైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల కాలంలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 100 డాలర్లు పైనే ట్రేడవుతూ వచ్చింది. క్రూడాయిల్ తగ్గుముఖం పట్టడం వల్ల దిగుమతులపై ఆధారపడే భారత్ వంటి దేశాలకు మేలు చేకూరుతుంది.

# సిగాచీ బాధితులను నట్టేట ముంచారు

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)**




సిగాచి ప్రమాద బాధితులకు ఇచ్చిన హామీని కూడా నిలుపుకోలేక తన అసమర్థతను సీఎం రేవంత్ రెడ్డి మరోసారి చాటుకున్నారని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. నాడు కోటి రూపాయల సాయం అంటూ సిగాచి బాధితులను నమ్మబలికి అందులో సగం కూడా వారికి చేర్చని రేవంత్ రెడ్డి నయవంచనలో తనను మించినవారు లేరని నిరూపించుకున్నారని అన్నారు. ఆ పూటకు మాటలు చెప్పడం.. ఆ తర్వాత తాను చెప్పిన మాటలకే విలువ ఇవ్వకపోవడం రేవంత్ రెడ్డికే చెల్లిందని విమర్శించారు. సిగాచి పరిశ్రమ అగ్నిప్రమాదంలో 54 మంది అమాయక కార్మికులు ప్రాణాలు కోల్పోతే, ఆ బాధితుల కుటుంబాలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహ.. మృతదేహాల సాక్షిగా ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించారని తెలిపారు. కానీ ఇదంతా కంటితుడుపు చర్యే అని, బాధితులకు జరిగిన న్యాయం శూన్యమని ప్రభుత్వం అసెంబ్లీలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంతో తేటతెల్లమైందని పేర్కొన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం కుమ్మక్కై పరిహారం లెక్కల్లో చేస్తున్న మోసం అంతా ఇంతా కాదని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం అసెంబ్లీలో సమర్పించిన అధికారిక లెక్కల ప్రకారం, 54 మంది బాధితులకు కలిపి ఇప్పటివరకు చెల్లించిన రూ. 24.51 కోట్లను విభజించి చూస్తే, ఒక్కో కార్మికుడి కుటుంబానికి సగటున అందిన పరిహారం కేవలం రూ. 45.40 లక్షలు మాత్రమే అని తెలిపారు. అంటే ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన కోటి రూపాయల పరిహారంలో ఇంకా ఒక్కో కుటుంబానికి దాదాపు రూ. 54.60 లక్షల చొప్పున, మొత్తంగా రూ. 29.48 కోట్ల బకాయిని ఈ ప్రభుత్వం ఎగ్గొట్టి బాధితులను నట్టేట ముంచిందని మండిపడ్డారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ పేద బాధిత కుటుంబాలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. ఇక్కడ మరో మోసం దాగుందని విమర్శించారు. యాజమాన్యం తాము 40 నుంచి 42 లక్షలు ఇస్తున్నామని కోర్టుల ముందు ఒప్పుకుందని చెప్పారు. అసలు నిజమేంటంటే, వారు సొంతంగా ఇచ్చిన 25 లక్షలకు.. కార్మికులు చనిపోవడం వల్ల చట్టబద్ధంగా వారికి రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ, లైఫ్ ఇన్సూరెన్స్ డబ్బులను కూడా కలుపుకుని ఈ లెక్కలు చూపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, యాజమాన్య అమానవీయతకు, దిగజారుడుతనానికి పరాకాష్ట అని మండిపడ్డారు. అంతేకాదు, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన కార్మికుల వైద్య ఖర్చులను కూడా ఈ అరకొర పరిహారంలోనే కోత విధించడం దారుణమని అన్నారు. ఇక ప్రమాదంలో కాలి బూడిదై ఆచూకీ దొరకని 8 మంది కార్మికుల కుటుంబాలను డెత్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పించుకున్న దుర్మార్గ ప్రభుత్వం ఇది అని విమర్శించారు. ఇది కేవలం ఒక ప్రమాదం కాదు, యాజమాన్యం నిర్లక్ష్యంతో జరిగిన సామూహిక హత్య అని హరీశ్‌రావు అన్నారు. ఫ్యాక్టరీలో భద్రతా ప్రమాణాలు గాలికొదిలేశారని విచారణలో ఆధారాలతో సహా స్పష్టంగా తేలిందని చెప్పారు. బాధితుల పక్షాన హైకోర్టులో కేసు వేసి, న్యాయస్థానం మొట్టికాయలు వేస్తే తప్ప పోలీసులు కదలలేదని హరీశ్‌రావు తెలిపారు.

# పదేళ్లు అధికారంలో ప్రజలను ఎందుకు కలవలేదు

మొదటిపేజీ తరువాయి

పాదయాత్ర చేస్తానని మాజీ మంత్రి కేటీఆర్ ఇప్పుడు ఎందుకు అంటున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉండి ఆయన ఎందుకు ప్రజల్లోకి పోలేదని నిలదీశారు. ప్రజా సమస్యలను పరిష్కరించేది అధికార పార్టీనేనని.. అందుకే కాంగ్రెస్‌ను టార్గెట్ చేశానని కవిత తెలిపారు. ఆయా సమస్యల ఆధారంగా బీఆర్ఎస్‌పైన కూడా మాట్లాడుతానని అన్నారు. పరిగిలో రైతు దీక్షకు మద్దతు ఇచ్చేందుకు వెళ్తున్నానని చెప్పి.. హరీశ్‌రావు హౌస్ అరెస్ట్ అయ్యారని తెలిపారు. ఆ సమయంలో హరీశ్‌రావు ఫోన్ చేస్తే పోలీసులు ఆయన ఇంటికి వచ్చి హౌస్ అరెస్ట్ చేశారని విమర్శించారు. హరీశ్‌రావు పరిగిదాకా కూడా పోలేదని ఎద్దేవా చేశారు. తాము పరిగి వెళ్లి రైతులకు మద్దతుగా దీక్షలో పాల్గొన్నామని స్పష్టం చేశారు. పోలీసులు తమను అరెస్టు చేశారని.. రైతులకు మద్దతుగా తాము నిలిచామని తెలిపారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఏ విధంగానైతే పోరాటం చేశామో...అదే విధంగా పరిగిలో కూడా పోరాటం చేశానని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా పోరాటం చేస్తానని కవిత పేర్కొన్నారు. తెలంగాణలో అన్నివర్గాలకు అధికారం రావాలన్నదే తన ధ్యేయమని వ్యాఖ్యానించారు. అందరికీ అధికారమని మాట్లాడుతారని.. దీనిని ఆచరణలోకి తీసుకురావాలని తాను ప్రారంభించాకే తనకు కష్టాలు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి పెట్టబోయే పార్టీకి మారోజు వీరన్న అనుచరులు, సీపీయూఎస్ఐ, దళిత బహుజన రాజ్యాధికార సంస్థ మద్దతు ఇచ్చారని తెలిపారు. శుక్రవారం జాగృతి కార్యాలయంలో కవితను పలువురు కలిశారు. ఆమెను కలిసిన వారిలో సీపీయూఎస్ఐ కేంద్ర కమిటీ కార్యదర్శి కోదండం, రాష్ట్ర కార్యదర్శి వెంకన్న, దళిత బహుజన రాజ్యాధికార కన్వీనర్ గుడిపల్లి రవన్న, మారోజు వీరన్న సహచరులు కిషన్ నాయక్ సహా పలువురు నాయకులు ఉన్నారు. ఈసమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. ప్రతి కష్టాన్ని పాఠంగా భావిస్తూ.. సామాజిక తెలంగాణ సాధించే వరకు పోరాటం చేస్తానని కవిత స్పష్టం చేశారు. సర్వోదయ తెలంగాణ తన లక్ష్యమని.. అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. మారోజు వీరన్న అనుచరుల మద్దతు ఎంతో శక్తిని ఇస్తుందని అన్నారు. తమతో మారోజు వీరన్న అనుచరులు కలవటమంటే ఇక తమను ఆపే శక్తే లేదని పేర్కొన్నారు. ఏదైనా శని ఉంటే.. అది తొలగిపోవడం కోసమే తాను వారణాసి వెళ్లి పూజలు చేశానని ప్రస్తావించారు. తాను పెట్టే పార్టీ సక్సెస్ కావాలని కోరుకున్నానని తెలిపారు. బీఆర్ఎస్‌కు చెందిన కొందరు మాజీ ఎమ్మెల్యేలు తనను కలిశారని.. పేర్లు మాత్రం తాను బయటకు చెప్పనని అన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్‌ను ముందుగా టార్గెట్ చేశానని తెలిపారు. తనను ఆ పార్టీ సస్పెండ్ చేసిందని కవిత ప్రస్తావించారు.

# రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా

మొదటిపేజీ తరువాయి

మహిళల రిజర్వేషన్లకు ఎంఐఎం వ్యతిరేకం. ఈ అంశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను కలిపింది ఎంఐఎం పార్టీయే. సీఎం రేవంత్‌రెడ్డిది హైబ్రిడ్ ఫార్ములా కాదు.. అది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణ, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. విపక్షాలు రాజకీయ దురుద్దేశంతో, ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నాయని ఆయన మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలును అడ్డుకోవాలనే తప్పుడు ఆలోచనతో ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ అపోహలు సృష్టించడం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రతిపక్షాలు పార్లమెంట్ సాక్షిగా పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయని, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం వారి రాజకీయ ప్రయోజనాల కోసమేనని ధ్వజమెత్తారు.దక్షిణ భారతదేశానికి న్యాయం చెయ్యడమే మోదీ ఫార్ములా. న్యాయమా, అన్యాయమా అనే దానిపై చర్చకు సిద్ధమా? అసదుద్దీన్ హైబ్రిడ్ ఫార్ములా ఇది, రేవంత్ రెడ్డి ఫార్ములా కాదు. మజ్లిస్ పార్టీ మహిళ రిజర్వేషన్లకు వ్యతిరేకం. ఈ పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను కలిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం మజ్లిస్ పార్టీకి లొంగిపోయి పనిచేస్తోంది.

# 30లక్షలకు పైగా ధాన్యం సేకరణ చేపట్టండి

మొదటిపేజీ తరువాయి

కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు, ఇతర అంశాలపై చర్చించారు. కేంద్ర మంత్రితో భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..'దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో వరిధాన్యం ఉత్పత్తి జరుగుతోంది. ఈ రబీ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేయబోతున్నాం. వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేసిన 48 గంటల్లోనే మద్దతు ధర డబ్బులు వారి ఖాతాల్లో వేస్తున్నాం. ఈ రబీ సీజన్‌లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ ద్వారా తీసుకోవాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశాం. కేంద్రం నుంచి తెలంగాణకు రూ.1,400 కోట్లు రావాల్సి ఉంది. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆ నిధులను విడుదల చేయాలని కోరాం. కేంద్రం పోషకాహార పంపిణీ పథకాన్ని రద్దు చేసింది. ఇది సరైన విధానం కాదు' అని తెలిపారు. ఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పర్యటన బిజీబిజీగా సాగుతోంది. డీలిమిటేషన్‌పై హైబ్రిడ్ మోడల్‌కు మద్దతు కూడగట్టేందుకు ఆయన ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు దక్షిణాది రాష్ట్రాల వాదనను జాతీయస్థాయిలో వినిపించేందుకు కృషి చేస్తున్నారు. ప్రోరేటాకు వ్యతిరేకంగా దక్షిణాది ముఖ్యమంత్రులను రేవంత్ సమన్వయం చేస్తున్నారు. అదే సమయంలో పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలుస్తున్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, పథకాలపై చర్చిస్తున్నారు.

# తేజస్వీ వ్యాఖ్యలను తొలగించేలా చేయండి

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవమానించే విధంగా భాజపా ఎంపీ తేజస్వీ సూర్య పార్లమెంట్‌లో మాట్లాడారని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చడం సరికాదన్నారు. తేజస్వీ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఇందుకు లోక్‌సభ స్పీకర్‌ను ఒప్పించాలని ఆయన కోరారు. ఎంపీ విషయంలో చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డికి మంత్రి లేఖ రాశారు. ఈ లేఖపై డీజీపీ స్పందించారు. చట్టసభల్లో మాట్లాడిన అంశాలపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు ఉండదని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తేజస్వి మాట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు మౌనంగా ఉన్నారని మంత్రి మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్తాన్ విభజనతో పోల్చడం సరికాదన్నారు. ఎంపీపై చర్యలు తీసుకోవాలని డీజీపీ శివధర్‌రెడ్డిని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై చర్చలో ఎంపీ తేజస్వి సూర్య పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజనను ప్రస్తావిస్తూ.. బ్రిటీష్ వాళ్లు చేసిన భారత్- పాకిస్తాన్ విభజనకంటే దారుణంగా ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను వేరే చేశారంటూ ఎంపీ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ విభజనపై ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి.


# తేజస్వీ సూర్య మాటల్లో తప్పేముంది

మొదటిపేజీ తరువాయి

రాష్ట విభజన సమయంలో కాంగ్రెస్ తప్పిదాలతో పలువురు యువకులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని ఎంపీ తేజస్వి సూర్య చెప్పారని తెలిపారు. 2009లో కాంగ్రెస్ తెలంగాణ ఏర్పాటుకు సహకరించి మళ్లీ వెన్నక్కి తగ్గారని.. దీని గురించే తేజస్వి సూర్య మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డి గతంలో సోనియాగాంధీని బలిదేవత అన్నారన్న విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అంటూ విమర్శించారు. అలాంటి రేవంత్ కుఏబినేట్‌లో ఉన్న పొన్నం తదితరులు గతాన్ని మరిచి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కరీంనగర్‌లో రణభేరి కార్యక్రమానికి రేవంత్ రెడ్డి తుపాకీ పట్టుకొని వెళ్లారని కేంద్ర మంత్రి తెలిపారు. 1400 మంది బలిదానాలకు హత్యలకు కారణమైన పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. ఒక్క ఓటు, రెండు రాష్ట్రాలు అనే నినాదానికి కట్టుబడి, రాష్ట్ర విభజనకు మద్దతు ఇచ్చింది బీజేపీ అని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ కావాలని అడ్డుకుంటోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అవినీతి గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు.

# కాళేశ్వరంపై ఎలాంటి దురుద్దేశ్యం లేదు

మొదటిపేజీ తరువాయి



కాళేశ్వరంపై ప్రతి ఏడాది రూ.10వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు. ప్రజాధనం ఉపయోగించడంతోనే దాన్ని ఎలా రిపేర్ చేయాలో ఆలోచించి ముందుకు వెళున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అన్నీ విషయాలు గమనిస్తున్నారని అన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ డ్యామేజ్ సాయిల్ టెస్ట్, డిజైన్ల ఖర్చులను కాంట్రాక్ట్ సంస్థలే భరిస్తాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# వాణిజ్య పన్నులు నూరు శాతం వసూలు చేయాలి

## - బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్.వి.వినోద్ కుమార్

**బాపట్ల : ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం) :**

జిల్లాలో వాణిజ్య పన్నులు నూరు శాతం వసూలు చేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్.వి.వినోద్ కుమార్ తెలిపారు.వాణిజ్య పన్నుల వార్షిక ప్రణాళికపై అనుబంధ శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.....చట్టబద్ధంగా వాణిజ్య పన్నులు వసూలు పక్కాగా జరగాలని చెప్పారు.వాణిజ్య పన్నుల వసూళ్లలో 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి రూ.116.83 కోట్లు లక్ష్యం అన్నారు.ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో జిల్లాకు రావలసిన పన్నులు వసూలు చేయకపోవడం ఏమిటని కలెక్టర్ నిలదీశారు.పన్నుల రూపంలో జిల్లాకు రూ.94.22 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.అధికారుల నిర్లక్ష్యం ద్వారా లక్ష్యాలు చేరుకోలేకపోవడం సరైన పద్ధతి కాదన్నారు.ప్రొఫెషనల్ పన్ను గత ఆర్థిక సంవత్సరంలో రూ.4.53 కోట్లు వసూలు చేయాలని లక్ష్యం కాగా,కేవలం రూ.3.59 కోట్లు వసూలు అయిందన్నారు.బాపట్ల డివిజన్ పరిధిలో 190 మంది,చీరాల డివిజన్ పరిధిలో 174 మంది మాత్రమే ప్రొఫెషనల్ పన్ను చెల్లింపులపై ఆరా తీశారు.వాణిజ్య పన్నులపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు.జిల్లా వ్యాప్తంగా ఆయా శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులలో చట్టబద్దంగానే గుత్తేదారుల నుంచి పన్నులు వసూలు చేయాలని అన్నారు.అలాగే మండల స్థాయిలో జరిగే అభివృద్ధి,వివిధ నిర్మాణ పనులకు కచ్చితంగా పన్ను వసూలు చేయాలన్నారు.ఇందుకొరకు ఆయా శాఖల అధికారులు,బ్యాంకులు సమన్వ యంతో సహ కరించాలన్నారు.ప్రైవెట్ వైద్యశాలలు,వాణిజ్య సంస్థల నుంచి లక్ష్యం మేరకు పన్నులు వసూలు చేయాలన్నారు.పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం ఉండరాదని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. వాణిజ్య పన్ను చెల్లించకుండా అక్రమంగా తరలిస్తున్న ట్రక్కును సీజ్ చేశామని అధికారులు కలెక్టర్ కు వివరించారు.ఆ ట్రక్కును ఒక గోదాములో భద్రపరచగా,సదరు ట్రక్కు డ్రైవర్ పరరాయ్యాడని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.సంబంధిత ఘటనపై స్పందించిన కలెక్టర్ బాధ్యులపై వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాణిజ్య పన్నుల శాఖ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని



సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వాణిజ్య పన్నుల శాఖ అధికారిణి గ్లోరీ,డీపీఓ ప్రభాకర్,ఎల్ డీ ఎం శివకృష్ణ,కమిటీలోని ఆయా శాఖల జిల్లా అధికారులు,ఆర్డీఓ లు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వద్ద కృతి ఫౌండేషన్ చలివేంద్రం ప్రారంభం

**బాపట్ల : ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం) :**

బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వద్ద శుక్రవారం కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాన్ఫిడోస్ ల్యాబ్ కంపెనీ విజయ్ సహకారంతో చలివేంద్రాన్ని ఫౌండేషన్ చైర్మన్ ఆకురాతి వెంకట అశ్విని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ వెంకట అశ్విని మాట్లాడుతూ... ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడానికి తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి లభిస్తుందని అన్నారు.ఈ చలివేంద్రంలో 350 మంది బాటసారులకు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అప్పికట్ల కో - ఆర్డినేటర్ షేక్ ఫయాజ్,ఇతర వాలంటీర్లు పాల్గొన్నారు.






# సంఘం డైరీ పాల పాకెట్ కొనుగోలు చేస్తే అది ప్లాస్టిక్ లా మారింది

**బాపట్ల : ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం) :**

బాపట్ల జిల్లా బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలంలోని ఇస్లాం పేట దగ్గర ఒక దుకాణంలో శుక్రవారం మెకానిక్ కరీమా అనే అతను పాల పాకెట్ కొనుగోలు చేశారు.తీర ఇంటికి






వెళ్లి గిన్నెలో పోయటానికి తీయగా అందులో నుంచి ఒక ప్లాస్టిక్ లాంటి పదార్థం వచ్చింది.దీనిపై దుకాణం యజమానిని అడుగగా అది తనకు సంబంధం లేదని తెలియజేశాడు.దీనిపై ఎవరికి తెలియజేయాలి అని పాల పాకెట్ కొనుగోలు చేసిన కరీమా ప్రశ్నిస్తున్నారు.ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టణాల్లోనే కాకుండా మండల పరిధిలో కూడా తనిఖీలు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.దుకాణాల మీద తనిఖీలు నిర్వహిస్తే ఏం లాభం లేదని పాల పాకెట్ లు ఉత్పత్తి అయ్యే డైరీల మీద తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

# క్షతగాత్రులని గోల్డెన్ అవర్ లో సరైన చికిత్స అందిస్తే బ్రతుకుతారు

## - ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు







**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం న్యూస్)**

రోడ్డు ప్రమాదాల్లో ప్రమాదం జరిగిన గంట లోపు క్షత గాత్రులను హాస్పిటల్ కి తరలించి చికిత్స అందితే క్షతగాత్రులు జీవించే అవకాశాలు అధికమని ట్రాఫిక్ అదనపు డీసీపీ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా కార్యక్రమం 5వ రోజు సందర్భంగా శుక్రవారం రోడ్డు ప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనపై ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో హన్మకొండ పోలీస్ స్టేషన్ ఆవరణలో గోల్డెన్ అవర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంట అయిన "గోల్డెన్ అవర్"లో బాధితులకు అందించే వైద్య సహాయం ప్రాణాలను రక్షించడంలో ఎంత ముఖ్యమో వైద్యులు వివరించారు. సీపీఆర్ పద్ధతిని ప్రత్యక్ష ప్రదర్శనతో చూపించి, సిబ్బందికి ప్రాక్టికల్ శిక్షణ అందించారు. గుండె ఆగిన సందర్భాల్లో సీపీఆర్ ద్వారా ప్రాణాలను ఎలా కాపాడవచ్చో వివరంగా వైద్యులు వివరించారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న "రాహ్-వీర్" పథకం, "పీఎం రాహత్ పథకాలపై పోలీస్ సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు.కార్యక్రమం ముగింపులో ట్రాఫిక్ విధుల్లో నిత్యం సేవలందిస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి అధికారుల చేతుల మీదుగా కూలింగ్ గ్లాసులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అదనపు డీసీపీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, ప్రమాదాల సమయంలో తక్షణ సహాయం అందించే సామర్థ్యాన్ని పెంచడం ప్రధాన లక్ష్యంగా నిర్వహించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు ట్రాఫిక్ సత్యనారాయణ, నర్సింహా రావు, హనుమకొండ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు వరంగల్, హనుమకొండ, కాజీపేట, సీతారెడ్డి, వెంకన్న, సుజాత తో పాటు హనుమకొండ ఇన్స్పెక్టర్ పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ విభాగాలకు చెందిన సుమారు 100 మంది సిబ్బంది పాల్గొన్నారు.

# "నో హెల్మెట్‌డ నో పెట్రోల్" అమలు చేయాలి

## - జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం న్యూస్)**

ప్రజాపాలనప్రగతి కార్యా చరణ లో భాగంగా జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పెట్రోల్ బంక్ యజమానుల తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేయడానికి "నో హెల్మెట్‌డ నో పెట్రోల్" అనే విధానాన్ని కఠినంగా అమలు చేయాలని పెట్రోల్ బంక్ యజమాన్యాన్ని ఆదేశించారు. పెట్రోల్ బంకులకు వచ్చే వాహన దారులకు హెల్మెట్ అవసరం పై అవగాహన కల్పించాలని, నియమాలు పాటించే వారిని ప్రోత్సహించాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు సహకరించాలని, ప్రజల్లో భద్రతపై చైతన్యం పెంచడం లో పెట్రోల్ బంక్ యజమానులు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ పేర్కొన్నారు. శనివారంతో అరైవ్ అలైవ్ కార్యక్రమం చివరి రోజున పెట్రోల్ బంకుకి హెల్మెట్ ధరించి సీట్ బెల్ట్ ధరించి వచ్చే వారికి గులాబీ పువ్వును బహుకరించి సురక్షితమైన ప్రయాణం చేయాలని సూచించాలని వాహన దారులకు అవేర్నెస్ కల్పించే ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై వి గణేష్, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కిష్టయ్య, పెట్రోల్ బంక్ యజమానులు పాల్గొన్నారు.




# వచ్చే నెల 9న జాతీయ లోక్ అదాలత్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు వచ్చే నెల 9న తాడేపల్లిగూడెం కోర్టు భవనాల సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నామని 11వ అదనపు జిల్లా జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ షేక్ సికందర్ బాషా శుక్రవారం తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో 30, 20, 10 సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రయత్నిస్తామని, ఈ లోక్ అదాలత్‌లో అన్ని రకాల సివిల్ కేసులు, రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద బీమా కేసులు , బ్యాంక్ ప్రీ-లిటిగేషన్ కేసులు పరిష్కరించబడతాయని తెలియజేశారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు ఉపయోగించుకుని తమ వివాదాలను పరిష్కరించుకోవాలని కోరారు.

ప్రజావీక్షణం దినపత్రిక

# ఖకన్నెపల్లి గ్రామంలో గర్భిణీ మహిళలకు వైద్య పరీక్షలు

## కుష్టు సర్వేతో పాటు అవగాహన కార్యక్రమాలు






**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం న్యూస్)**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, కౌటాల మండలం కన్నెపల్లి గ్రామం లో ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో పలు ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించ బడినాయి. గ్రామంలో గర్భిణీ మహిళల కోసం ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు కుష్టు (లేప్ర్య) సర్వే మరియు పైలేరియా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాలను సర్పంచ్ మోర్లే పార్వతి, ఉప సర్పంచ్ మోర్లే సమత, గ్రామ కార్యదర్శి మరియు వైద్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. గర్భిణీ మహిళలకు షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. తల్లీ-బిడ్డల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. అదేవిధంగా గ్రామంలో కుష్టు వ్యాధి సర్వే నిర్వహించి, పైలేరియా బాధితులకు పాదరక్షలు పంపిణీ చేశారు. కుష్టు మరియు పైలేరియా వ్యాధుల లక్షణాలు, వ్యాప్తి మార్గాలు, చికిత్స విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇప్పటికే పాజిటివ్ కేసులు ఉన్న వారు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించడం ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ ఎచ్ పి, ఫౌజియా, ఎ ఎన్ ఎమ్ పెంటుబాయి, పి సి ఎ సుజాత, ఓ ఆర్ డబ్ల్యూ స్వప్న, ఆశా కార్యకర్త అనిత, అంగన్‌వాడీ వర్కర్ హేమావతి, గ్రామ వార్డ్ సభ్యులు, మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఎంసీ వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంకా కాంచనమాల

**పోలవరం:ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం)**



ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం బుట్టాయిగూడెం మండలం బిజెపి సీనియర్ నాయకులు, ఏఎంసీ వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి నాయకురాలు, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంకా కాంచనమాల ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రామకృష్ణ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంచనమాల ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధిలోనూ, పార్టీ బలోపేతంలోనూ ఆయన పోషిస్తున్న పాత్ర అభినందనీయమని ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆమె ఆకాంక్షించారు.అలాగే ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని రామకృష్ణ కి శుభాకాంక్షలు వెల్లువ కురిపించారు.

# ఫ్యాక్టరీస్ యాక్ట్ ప్రకారం ఎస్ పి ఎమ్ లో వెంటనే క్యాంటీన్, మరియు ఇతర సౌకర్యాలు కల్పించాలి....

## - సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ సిఐటియు అధ్యక్షులు జే. మల్లికార్జున్ డిమాండ్.....

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 17(ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వై.మోహన్ బాబుని కలసి సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సిర్పూర్ పేపర్ మిల్లులో వెంటనే క్యాంటీన్, మరియు ఇతర సౌకర్యాలు కల్పించాలని మెమోరాండ్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిర్పూర్ పేపర్ మిల్లు మజ్దూర్ యూనియన్ ఈ 2510 అధ్యక్షులు జె. మల్లికార్జున్ మాట్లాడుతూ, గతంలో అనేక వెల్ఫేర్ సౌకర్యాలు పొందిన కార్మికులు 2018 ఆగస్టు నుండి జెకే యాజమాన్యం టేకొవర్ చేసిన తర్వాత కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని ది సిర్పూర్ పేపర్ మిల్ ప్రైవేట్ లిమిటెడ్ లో మొత్తం 2,188 మంది కార్మికులు పని చేస్తున్నారు. ఇందులో 373 మంది పర్మినెంట్, 600 మంది కాంట్రాక్ట్ వర్కర్స్ అఫిషియల్ టైమ్ పీస్ నుండి సప్లై చేసేవారు, మరో 800 మంది జాబ్ కాంట్రాక్ట్ వర్కర్స్, 415 ఎంసిఎస్ కలిపి మొత్తం సుమారు 2,188 మంది ఉన్నారనీ ఈ కంపెనీ పున: ప్రారంభమై 8 సంవత్సరాలు గడిసినా ఇప్పటి వరకు క్యాంటీన్ సౌకర్యం లేదు. కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ అన్నారు.ఫ్యాక్టరీల చట్టం-1948లోని సెక్షన్ 46 ప్రకారం 250 మంది కంటే ఎక్కువ మంది కార్మికులు పనిచేసే ప్రతి కర్మాగారంలో యాజమాన్యం తప్పనిసరిగా క్యాంటీన్ సౌకర్యం కల్పించాలనీ డిమాండ్ చేశారు. ఇప్పటి కైనా అధికారులు వెంటనే స్పందించి తగు ఆదేశాలు జారీ చేసి ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ను పంపి సబ్సిడీతో కూడిన క్యాంటీన్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలినీ తెలిపారు ఈ కార్యక్రమంలో సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపాల్ పాల్గొన్నారు.



# వృత్తి విద్యలో అగ్రస్థానం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఘనత

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఈ ఏడాది అద్భుతమైన విద్యా ఫలితాలు సాధించి జిల్లా స్థాయిలో విశిష్ట స్థానాన్ని సంపాదించారు. ముఖ్యంగా వృత్తి విద్యా విభాగంలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలతో పాటు జిల్లాకు కూడా మంచి పేరు తెచ్చారు.ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎం. శృతి కళాశాల మరియు జిల్లా ప్రథమ స్థానాన్ని సాధించగా, మొదటి సంవత్సరం విద్యార్థిని సనఫ్ జరీన్ కూడా అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా ప్రథమ స్థానం పొందింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సి. హెచ్. కల్యాణి ఈ ఇద్దరు విద్యార్థినులను సన్మానించి, శాలువా కప్పి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఈ ప్రతిభావంతులైన విద్యార్థినులు మన జిల్లాకు గర్వకారణమని, వారి విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.లెక్చరర్ సయ్యదా ఫిర్దౌస్ ఫాతిమా కూడా ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థినులకు అభినందనలు తెలిపారు. కృషి, పట్టుదల మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయం సాధ్యమైందని చెప్పారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఇదే విధంగా మరిన్ని విజయాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



# హెల్మెట్ తప్పనిసరి

## - ఏసీపీ ప్రశాంత్ రెడ్డి

## - అరైవ్ అలైవ్ ప్రచారానికి ప్రజల మద్దతు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం న్యూస్)**

రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ ప్రచారంలో భాగంగా హసన్ పర్తి మండలం వంగపహాడ్ గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సీఐ చేరాలు ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతను వివరించారు. సుమారు 100 మందికి డాక్టర్ రమేష్ సహకారంతో హెల్మెట్స్ అంద చేయటం జరిగింది. గ్రామస్తులు పాల్గొని రోడ్డు భద్రత పై ప్రమాణం చేశారు. గ్రామస్తులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసిపి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని సూచించారు. ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను నివారించ వచ్చని తెలిపారు. హెల్మెట్ ను ధరించడం వల్ల వారి ప్రాణాలకు, బంగారు భవితకు రక్షణ కల్పించిన వారవుతామన్నారు. మనం ధరించే హెల్మెట్ వల్ల అది మన ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని, రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు తలకు తగిలే చిన్న గాయం కూడా ప్రాణాంతకం కావచ్చు. ఆ ప్రమాదం నుండి మనల్ని రక్షించేది ఒక్క హెల్మెట్ మాత్రమేనని, మీరు వాహనంపై బయటకు వెళ్ళినప్పుడు ఇంటి వద్ద మీ కోసం మీ భార్యాబిడ్డలు, తల్లిదండ్రులు ఎదురు చూస్తుంటారని మర్చిపోవదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రవి, గోవర్ధన్, స్థానిక కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్, రిలీఫ్ హాస్పిటల్ ఛైర్మెన్ డాక్టర్ రమేష్, గ్రామ పెద్దలు, యువకులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

## - ఎంపీపీ కట్టుపోయిన వెంకటలక్ష్మి

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం)**

ప్రజలకు ఎటువంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మండల పరిషత్ అధ్యక్షురాలు కట్టుబోయిన వెంకటలక్ష్మి తెలిపారు. పెంటపాడు మండలంలోని అధికారులతో ఆమె అధ్యక్షతన శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు వేసవిలో తాగునీరు, పారిశుధ్యపై ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి చెరువులను పూర్తిగా నీటితో నింపుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాల్సిన భాద్యత అధికారులదేనని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పివివిఎస్ రాంప్రసాద్, ఇరిగేషన్ ఏఈ కిరణ్ కుమార్, మండల వ్యవసాయాధికారి రవికుమార్, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
18 శనివారం, ఏప్రిల్ 2026
5
www.prajaveekshanam.in

# విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఎవరిని ఉపేక్షించం

## - పురపాలక సంఘ కమిషనర్ ఏసుబాబు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం)**

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని పురపాలక సంఘ కమిషనర్ ఎం.ఏసుబాబు హెచ్చరించారు. పట్టణంలోని 28, 32వ వార్డుల్లో ఆయన శుక్రవారం విస్తృత తనిఖీలు నిర్వహించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయా వార్డుల్లో పారిశుద్ధ్య నిర్వహణ, కొత్తగా నిర్మిస్తున్న సి.సి రహదారుల పనుల నాణ్యత, డ్రెయినేజీ వ్యవస్థను పరిశీలించారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యతాపరమైన లోపాలు లేకుండా చూడాలన్నారు. పనులను వేగవంతం చేసి నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. డ్రెయిన్లలో త్వరితగతిన పూడిక తీయించి, చెత్తను సకాలంలో తరలించాలని సిబ్బందికి సూచించారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వార్డుల్లో మంచినీటి నమూనాలను సేకరించి పరీక్షలు జరిపి ఇంటి యజమానులకు నీటి శుభ్రత గురించి తెలియజేశారు. వేసవి కాలం దృష్ట్యా నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు, ప్రజల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండాఎవరి విధులను వారు సక్రమంగా నిర్వర్తించాలని, ఎవరైనా అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. ఆయా వార్డులను కమిషనర్ ఏసుబాబు సైకిల్ పైనే పర్యటించటం విశేషం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, శానిటేషన్ సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# గొర్రెల శ్రీధర్ కు వెల్లివెత్తిన అభినందనలు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం)**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ ను తెలుగుదేశం పార్టీ రూరల్ మండల అధ్యక్షులు పరిమి రవికుమార్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్,తాడేపల్లిగూడెం రూరల్ మండలం తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ శనగన శ్రీనివాస్ గౌడ్, చినతాడేపల్లి గ్రామ మాజీ సర్పంచ్, తాడేపల్లిగూడెం రూరల్ మండలం గౌడ్ సంఘం అధ్యక్షులు చిటికెన శ్రీనివాసరావు శుక్రవారం కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పుష్పగుచ్ఛాలు, శాలువాతో ఘనంగా సత్కరించారు.







# ఉపాధి హామీ పనులను పరిశీలించిన

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్





**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 17(ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని బట్టుపల్లి, ఎన్‌జీఓ కాలనీ గ్రామాలకు సంబంధించిన ఉపాధి హామీ పనులను పరిశీలించేందుకు దరిగం ఫారెస్ట్‌లో పని ప్రదేశాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

ఈనెల 21 ఏప్రిల్ న కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద చలో సబ్ కలెక్టర్ కార్యాలయం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ కూలీలపై తీవ్ర ప్రభావం చూపుతున్న రెండు ఫోటోలు విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విధానం వల్ల అనేక మంది కూలీలకు పని దొరకకపోవడం జరుగుతోందని అన్నారు.

వికసిత భారత్ జి రామ్ జి పేరుతో ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచాలని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

ప్రస్తుతం 44-45 డిగ్రీల తీవ్ర ఎండల్లో పని చేస్తున్న కూలీలకు కనీస సదుపాయాలు అయిన మంచినీరు, టెంట్లు కూడా ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రభుత్వ కార్యాలయాల సమీపంలోనే పనులు జరుగుతున్నప్పటికీ, ఏ అధికారి కూడా పనిస్థలాలను సందర్శించి కూలీల సమస్యలను తెలుసుకోవడం లేదని అన్నారు.

పనులు చేసిన కూలీలకు కూలి డబ్బులు సమయానికి అందకపోవడం వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారని కూలీలు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. గ్రామాల నుండి 3-4 కిలోమీటర్ల దూరంలో ఉన్న పనిస్థలాలకు వెళ్లడానికి రోజుకు ఒక్కొక్కరికి సుమారు రూ.50 వరకు ఖర్చవుతుందని, ఆ ప్రయాణ ఖర్చులను ప్రభుత్వం భరించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.

అలాగే పనిస్థలాల్లో మెడికల్ కిట్ వంటి అత్యవసర సదుపాయాలు కూడా అందుబాటులో లేవని, పనిముట్లు అయిన సభలు, పారా, గంప, కొడవలి, గొడ్డలి వంటి సామగ్రిని ప్రభుత్వం అందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు.

ఉపాధి హామీ కూలీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# హిందూధర్మం వికసించాలి

## - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం)**

దేవాలయాల్లో పూజలు, జాతర వంటి సంప్రదాయ ఉత్సవాల నిర్వహణ ద్వారా హిందూ ధర్మం వికసిస్తుందని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలంలోని ఇటుకుల గుంటలో తీర్థాల మంగమ్మ అమ్మవారిని ఆయన శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అమ్మవారి ఆలయాన్ని నిర్మించిన టిడిపి సీనియర్ నాయకుడు వాడపల్లి సుబ్బరాజును అభినందించారు. విలువలతో కూడిన సమాజం ఏర్పడాలంటే ఆధ్యాత్మిక చింతన అవసరమని, అందుకు ఆలయాల నిర్మాణం ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు హిందువులంతా ఐకమత్యంతో కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



# గ్రామల రక్షణే ధ్యేయంగా అభివృద్ధి పనులకు శ్రీకారం

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని మాణిక్ గూడ గ్రామంలో గత కొన్నేళ్లుగా సాగుతున్న భూమి కోతకు శాశ్వత పరిష్కారం లభించింది.ఆడ ప్రాజెక్టు ముంపు ప్రాంతం కావడంతో గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన జిల్లా కలెక్టర్ కె. హరిత మరియు స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మి చొరవతో, రూ. 52 లక్షల వ్యయంతో రక్షణ గోడ పునర్నిర్మాణ పనులకు ఈ రోజు కలెక్టర్, ఎమ్మెల్యే కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసారు.ఈ నిర్మాణం ద్వారా గ్రామానికి తలెత్తుతున్న భూమి కోత సమస్య తీరడమే కాకుండా, భవిష్యత్తులో ప్రాజెక్టు ముంపు నుండి గ్రామస్తులకు పూర్తి రక్షణ లభిస్తుంది అని ఎమ్మెల్యే గారు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పలు అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇండియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షికోత్సవం

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం)**

విద్యార్థులు చదువుతోపాటు ఆట,పాటల్లోనూ రాణిస్తుండటం అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆకివీడులోని ఇండియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మొదటి వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ డైరెక్టర్ జీవి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా నగర పంచాయతీ చైర్ పర్సన్ జామి హైమావతి, ఎస్సై హనుమంతు నాగరాజు, పీడియాట్రిషన్ డాక్టర్ సమీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకుని వాటికోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. బాలికలు స్వీయ రక్షణ కోసం కరాటే వంటి విద్యను నేర్చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యనభ్యసించి, తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చెప్పారు. ఇష్టమైన రంగంలో రాణించాలంటే పాఠశాల స్థాయి నుంచి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టిసారించాలని వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్కూల్ డైరెక్టర్ జీవి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు వేసే ప్రతి అడుగు వారి విజయానికి మెట్టుగా నిలవాలన్నదే తమ విద్యా సంస్థ లక్ష్యమని వివరించారు. అతిథులను సాలువాలతో ఘనంగా సత్కరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల వేషధారణలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. వివిధ పోటీల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భారీగా తరలిరావడంతో పాఠశాల ప్రాంగణంలో ఎటుచూసినా పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కీర్తి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# గుబ్బల మంగమ్మ తల్లి దర్శనానికి వెళ్తున్నారా?

# అటవీ శాఖ నియమాలు తప్పనిసరి!

- అడవిని కాపాడండి.. అమ్మ దీవెనలు పొందండి: భక్తులకు ఆలయ కమిటీ,

- జంగారెడ్డిగూడెం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విజ్ఞప్తి

పోలవరం:ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం కామవరం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ గుబ్బల మంగమ్మ తల్లి దర్శనానికి వచ్చే భక్తులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆలయ కమిటీ మరియు అటవీశాఖ అధికారులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ, అడవి సంరక్షణపై భక్తులకు కీలక సూచనలు చేశారు.

**అటవీ సంరక్షణ - మనందరి బాధ్యత**

జంగారెడ్డిగూడెం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ, ఈ అటవీ ప్రాంతం కేవలం భక్తి కేంద్రమే కాకుండా, సుమారు 220 రకాల పక్షులకు, అందులో 40 రకాల అరుదైన జాతులకు నిలయమని గుర్తుచేశారు. భక్తులు చేసే చిన్న పొరపాటు మూగజీవాల ప్రాణాల మీదకు వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే "ప్రకృతిని ప్రేమిస్తేనే దైవకృప లభిస్తుంది. అడవి లేకపోతే జీవం లేదు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలంటే అడవిని సంరక్షించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత." అంటూ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తెలిపారు.

**భక్తులకు కీలక సూచనలు మరియు నిబంధనలు:లి**

అటవీ శాఖ మరియు ఆలయ కమిటీ కలిసి రూపొందించిన ఈ నియమాలను భక్తులు ఖచ్చితంగా పాటించాలని అధికారులు స్పష్టం చేశారు:

**ప్లాస్టిక్ రహిత క్షేత్రం :**

అడవిలోకి ప్లాస్టిక్ కవర్లు, వాటర్ బాటిళ్లు తీసుకురావద్దు. ప్లాస్టిక్ భూమిలో కరగడానికి 500 ఏళ్లు పడుతుందని, ఇది భూగర్భ జలాలను విషతుల్యం చేస్తుందని అధికారులు హెచ్చరించారు.

**విస్తరాకుల వాడకం :**

వంటలు మరియు భోజనాల కోసం కేవలం అరిటాకులు లేదా విస్తరాకులు మాత్రమే వాడాలి.

**వ్యర్థాల నిర్వహణ :**

చెత్తను నిర్దేశించిన డస్ట్‌బిన్‌లలోనే వేయాలి. ముఖ్యంగా మాంసపు వ్యర్థాలను అడవిలో పడేయడం వల్ల క్రూర మృగాలు జనావాసాల్లోకి వచ్చే ప్రమాదం ఉంది.




**అగ్ని ప్రమాదాల నివారణ:**

అడవిలో వంట చేసేవారు కేవలం గ్యాస్ స్టవ్స్ మాత్రమే వాడాలి.అలాగే అడవిలో ఎండుటాకులకు నిప్పు పెట్టడం నేరం.

**నిషేధిత అలవాట్లు :**

అటవీ ప్రాంతంలో పొగతాగడం, మద్యం సేవించడం పూర్తిగా నిషేధం. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని రేంజ్ ఆఫీసర్ హెచ్చరించారు.

**ఒక మొక్క - ఒక సంకల్పం**

ప్రతి భక్తుడు తమ తల్లి పేరు మీదనో, పుట్టినరోజు లేదా వివాహ వేడుకల సందర్భంగా అటవీ ప్రాంతంలో ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని మన్యం పులి ఆలయ కమిటీ సభ్యులు మరియు అటవీ శాఖ అధికారులు కోరారు.

**పర్యావరణాన్ని రక్షిద్దాం - మంగమ్మ తల్లి కృపకు పాత్రులవుదాం!**

# మధ్యాహ్న భోజన పథకం అమలుపై హర్షం

## - తాడువాయి హైస్కూల్‌లో జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ విజయకృష్ణ తనిఖీ





పోలవరం:ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం)

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' పట్ల విద్యార్థులు పూర్తి సంతృప్తిగా ఉన్నారని జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ వంటిపల్లి విజయకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించి, పథకం అమలు తీరును క్షుణ్ణంగా పరిశీలించారు.తనిఖీలో భాగంగా ఆయన పాఠశాల రికార్డులను పరిశీలించి, విద్యార్థుల హాజరు శాతం మరియు ఎంతమంది భోజన పథకాన్ని వినియోగించుకుంటున్నారనే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాలను సందర్శించి సరుకుల నిల్వలు, వాటి నాణ్యతను తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. స్వయంగా విద్యార్థులతో ముచ్చటించిన డాక్టర్ విజయకృష్ణ, భోజనం రుచి మరియు నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కూర్చుని భోజనం చేశారు. భోజనం నాణ్యతపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.పరీక్షా సమయంలో కొంతమంది విద్యార్థులు భోజనం చేయకపోవడాన్ని గమనించిన ఆయన, ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందిని ఆదేశించారు. "ప్రభుత్వం అందిస్తున్న ఈ పౌష్టికాహారాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు, సిబ్బంది చొరవ చూపి వారిని ప్రోత్సహించాలని."డాక్టర్ వంటిపల్లి విజయకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతారహితంగా రాహుల్ ప్రసంగం

## వైద్యశాఖమంత్రి సత్య కుమార్ యాదవ్ ఆగ్రహం

విజయవాడ,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

నారీ శక్తీ వందనం బిల్లుపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అత్యంత బాధ్యతారహితంగా మాట్లాడారని ఏపీ వైద్యశాఖమంత్రి సత్య కుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారిత బిల్లుపై, మహిళల అభివృద్ధి గురించి మాట్లాడమంటే ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అవహేళనగా మాట్లాడారని ధ్వజమెత్తారు. ఒక దేశ ప్రధానిని పట్టుకుని జాదూఘర్, ఓ మ్యాజిషన్ అని, ఓ సైనిక శక్తిని అవహేళన చేసేలా రాహుల్ గాంధీ మాట్లాడారని.. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ.. మోదీపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలందరికీ రాహుల్ ఫ్రస్టేషన్ అనేది తేటతెల్లమవుతుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ విమర్శించారు. ఓ ప్రతిపక్ష నేతగా ఉండాల్సిన అర్హతలు రాహుల్ గాంధీకి ఏమాత్రం లేవని ఎద్దేవా చేశారు. దేశ ప్రధాని మోదీ డెసిషన్, లీడర్ షిప్‌ని ప్రజలందరూ చూశారని వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి కళ్లముందు కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయంగా భారతదేశానికి ఖ్యాతి తీసుకొచ్చేలా ప్రధాని మోదీ చర్యలు చేపట్టారని ఉద్ఘాటించారు. మన సైనిక శక్తిని, దేశ భద్రతను అవమానించే విధంగా రాహుల్ గాంధీ మాట్లాడటం అత్యంత హేయమని ఆగ్రహించారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పేలా ప్రధాని మోదీ అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని ప్రస్తావించారు. సైనికుల బలం మన దేశ భద్రత సత్తా ఏంటో తెలిసి పాకిస్థాన్ కూడా తమపై దాడులు జరిగాయని ఒప్పుకుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. అలాంటి దేశ భద్రతపై, సైనికులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారని తెలిపారు. ఏ శక్తివంతమైన దేశానికి మన దేశం తీసిపోకుండా చేశారని చెప్పారు. నల్లదనాన్ని కట్టడి చేసినందుకు దేశ ప్రజలందరూ స్వాగతించారని అన్నారు. ప్రజల విజ్ఞతను రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నారా..? అని దుయ్యబట్టారు. ఎవరి హయాంలో ఎలా పాలనా సాగిందో ప్రజలందరూ మర్చిపోలేదని చెప్పారు. 2జీ స్కాం దగ్గర నుంచి కోల్ స్కాం వరకు లక్షల కోట్లు ఏవిధంగా దోచుకున్నారో అందరికీ తెలుసునని అన్నారు.

# శాస్త్రిపురం ఫ్లై ఓవర్ ప్రారంభం

## - ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలక అడుగుపడింది. నగరంలో మరో ఆర్వోబీ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. శుక్రవారం శాస్త్రిపురం రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ 71 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. సుమారు 490 మీటర్ల పొడవుతో, నాలుగు లైన్లలో ఫ్లై ఓవర్ జీహెచ్ఎంసీ నిర్మించింది. జీహెచ్ఎంసీ, సౌత్ సెంట్రల్ రైల్వేల సమన్వయంతో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టారు. శాస్త్రిపురం ఫ్లై ఓవర్ అందుబాటులోకి రావడంతో మైలార్ దేవ్‌పల్లి నుంచి ఫలక్‌నుమా మార్గంలో ప్రయాణం సులభతరం అయింది. ఉద్దమ్‌గడ్డ రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద ఏర్పడే ట్రాఫిక్ జామ్‌కు చెక్ పడనుంది. ప్రయాణ సమయం కూడా చాలా వరకు తగ్గనుంది. ఈ ÷÷–లఓల్గ÷వర్ ద్వారా మైలార్‌దేవ్‌పల్లి, వ్టటెపల్లి, ఫలక్‌నుమా, ఆర్టీసీ బస్ డిపో ప్రాంతాల మధ్య కనెక్టివిటీ మెరుగుపడింది.





# రైతన్నపై సర్కారు నిర్లక్ష్యం

## గిట్టుబాటు ధర లేక 'పొగాకు, మొక్కజొన్న' సాగుదారుల కన్నీరు

- వెంటనే కొనుగోలు కేంద్రాలు తెరవాలి

- వైయస్సార్సీపీ నేత జెట్టి గురునాధరావు డిమాండ్

పోలవరం:ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం)



మెట్ట ప్రాంత రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. ఆకాశాన్ని తాకిన పెట్టుబడి ఖర్చులు, పాతాళానికి పడిపోయిన ధరలతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నామని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పొగాకు, మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని మచిలీపట్నం పార్లమెంటు పరిశీలకులు, వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాధరావు ధ్వజమెత్తారు. ఏలూరు జిల్లాలోని చింతలపూడి, పోలవరం, గోపాలపురం ప్రాంతాల్లో ప్రధాన వాణిజ్య పంటగా ఉన్న పొగాకు సాగుపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "గతంలో రూ. 456 వరకు పలికిన పొగాకు ధర, నేడు కేవలం రూ. 265కే పరిమితం కావడం దారుణం" అని ఆయన పేర్కొన్నారు.సుమారు 31 వేల హెక్టార్లలో రాత్రింబగళ్లు కష్టపడి పండించిన పంటకు కనీస మద్దతు ధర లేకపోవడం ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు.వెంటనే కిలో పొగాకుకు రూ. 400 కనీస ధర వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మొక్కజొన్న పంట విషయంలోనూ ప్రభుత్వం మొండివైఖరి ప్రదర్శిస్తోందని గురునాధరావు మండిపడ్డారు.గత జగన్ ప్రభుత్వంలో రూ. 2,300 నుండి రూ. 2,700 వరకు లభించిన గిట్టుబాటు ధర, నేడు రూ. 1,800కు పడిపోయిందని గుర్తు చేశారు.ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు తమ పంటను రోడ్ల పక్కన, ఇళ్ల వద్ద నిల్వ ఉంచుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, దీనివల్ల దళారులు తక్కువ ధరకే కొంటూ రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు.జగన్మోహన్ రెడ్డి పాలనలో మార్క్‌ఫెడ్ ద్వారా రూ. 200 కోట్లు కేటాయించి రైతులను ఆదుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం వెంటనే స్పందించి: మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను యుద్ధప్రతిపాదికన ప్రారంభించాలి.అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించాలి. "ప్రభుత్వం తన మొద్దునిద్ర వీడకపోతే, రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం. అవసరమైతే ఈ సమస్యను మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే వరకు పోరాడుతాం" అని జెట్టి గురునాధరావు హెచ్చరించారు.

# మరింత పెరిగిన బంగారం ధర

హైదరాబాద్,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

భారత్‌లో బంగారం ధరలు గత మూడు రోజులుగా ఎంతో కొంత పెరుగుతూనే ఉన్నాయి. అంతర్జాతీయ అనిశ్చితులు తగ్గుతాయన్న సంకేతాలతో పాటు అక్షయ తృతీయ సమీపిస్తున్న తరుణంలో పసిడికి డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. గత మూడు రోజుల్లో పసిడి ధరలు సుమారు రూ.3 వేల మేర పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ కథనం ప్రకారం, ఉదయం 6.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,55,580గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,42,610గా ఉంది. వెండి ధర దాదాపుగా స్థిరంగానే ఉంది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,74,900ల వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,56,670గా ఉంది. ముంబైలో రూ.1,55,580 వద్ద, న్యూఢిల్లీలో రూ.1,55,730 వద్ద కదలాడుతోంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ పసిడి ధర చెన్నైలో రూ.1,43,610గా, ముంబైలో రూ.1,42,610గా, న్యూఢిల్లీలో రూ.1,42,760గా ఉంది. దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో వెండి ధరలు రూ.2.69 లక్షల నుంచి రూ.2.74 లక్షల వరకూ ఉన్నాయి. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రస్తుతం ఔన్స్ (31.10 గ్రాములు) 24 క్యారెట్ల పసిడి ధర 4,787 డాలర్ల వద్ద, ఔన్స్ వెండి ధర 78 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# రెండోరోజూ నల్లదుస్తులతో డిఎంకె సభ్యులు

## - ఆదరాబాదరాగా చట్టాలను తేవడంపై కనిమొళి అభ్యంతరం

న్యూఢిల్లీ,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

మహిళా రిజర్వేషన్ అమలు, లోక్‌సభ సీట్ల పెంపు బిల్లులపై పార్లమెంటులో రెండోరోజు చర్చ ప్రారంభమైంది. ప్రతిపక్షాల నిరసనల నడుమ సభ సాగుతోంది. ప్రభుత్వ తీరుపై మరోసారి ప్రతిపక్షాలు మండిపడ్డాయి. సభలో చర్చ జరుగుతుండగా మహిళా రిజర్వేషన్‌పై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారని ఆక్షేపించాయి. కేంద్ర ప్రభుత్వం తీరుపై డీఎమ్‌కే ఎంపీ కనిమొళి మండిపడ్డారు. డిఎంకె ఎంపిలు వరుసగా రెండోరోజూ నల్లదుస్తులతో సభకు హాజరయ్యారు. హోం మంత్రి అమిత్ షా పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని ఈ సందర్భంగా కనిమొళి అన్నారు. రోజుల వ్యవధిలో బిల్లులు ఆమోదింపచేసుకోవాలనే ప్రయత్నంలో రాజకీయ లెక్కలు కనిపిస్తున్నాయని అన్నారు. ఇది అసలైన సమాఖ్య స్ఫూర్తి కాదని అన్నారు. రాష్ట్రాల హక్కులను ఈ ప్రభుత్వం గుర్తించట్లేదని అన్నారు. ఢిల్లీ సార్ల కోసమే రాష్ట్రాలు ఉన్నట్టు కేంద్రం వ్యవహరిస్తోందని అన్నారు. కేంద్రం చర్యలపై మండిపడ్డారు. డీలిమిటేషన్‌కు మహిళా రిజర్వేషన్ బిల్లు బందీగా మారిందని అన్నారు. ఈ వ్యవహారాన్ని డీలిమిటేషన్‌తో లంకె పెట్టకూడదని అన్నారు. మహిళా బిల్లుకు అభ్యంతరం లేదని, కేవలం డీలిమిటేషన్ విషయంలోనే ఇంత తొందరెందుకని ప్రశ్నించారు. కావాలంటే ఉన్న సీట్లతోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు.

# పోలవరం పరిసరాల్లో పెద్దపులి సంచారం

## - భయాందోళనలో ప్రాజెక్ట్ కార్మికులు

పోలవరం,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

పశ్చిమ గోదావరి జిల్లాలోని ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో పెద్ద పులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. ప్రాజెక్ట్ పనుల్లో నిమగ్నమైన కార్మికుల కంట ఈ పులి పడటంతో భయాందోళన నెలకొంది. పెద్ద పులిని నేరుగా చూసిన కార్మికులు ప్రాణభయంతో పరుగులు తీశారు. జనసంచారం ఉన్న ప్రాంతంలోకి పులి రావడంతో ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తుందన్న భయంతో కార్మికులు పనులకు వెళ్లేందుకు భయపడుతున్నారు. ఈ సమాచారం అందగానే ప్రాజెక్ట్ అధికారులు, అటవీ శాఖ అప్రమత్తమయ్యారు. రంగంలోకి దిగిన అటవీ శాఖ అధికారులు పులి మెడలో 'రేడియో కాలర్' ఉండటాన్ని గుర్తించారు. దీని సహాయంతో పులి ప్రస్తుతం ఎక్కడ ఉంది? ఏ దిశగా వెళ్తోంది? అనే అంశాలను శాటిలైట్ సిగ్నల్స్ ద్వారా ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తున్నారు. పెద్దపులికి మత్తుమందు ఇచ్చి బంధించేందుకు రాజమండ్రి నుంచి ప్రత్యేక అనస్థీషియా నిపుణుల బృందం పోలవరానికి చేరుకుంది. పులి సంచరించే అవకాశం ఉన్న మార్గాల్లో బోన్లను ఏర్పాటు చేయడంతో పాటు, అటవీ సిబ్బంది గస్తీని ముమ్మరం చేశారు. పులి సంచరిస్తున్న నేపథ్యంలో ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల ప్రజలు, కార్మికులు ఒంటరిగా తిరగవద్దని, అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

# పేరు, ఫోటో వాడకుండా చూడండి

## - ఢిల్లీ కోర్టులో అలు అర్జున్ కేసు

న్యూఢిల్లీ,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అనుమతి లేకుండా ఆయన పేరు, ఫొటో, వాయిస్‌లను ఎవరూ వాడకూడదని కోరుతూ.. ఒక పిటీషన్ దాఖలు చేశారు. తన పేరు, ఫోటోలను ఉపయోగించుకుని పలు ఉత్పత్తులను విక్రయిస్తూ డబ్బు సంపాదించుకుంటూ తన ప్రతిష్ణను దెబ్బతీసేలా చేస్తున్న వారికి ఈ కేసు వర్తిస్తుందని, తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోరుతూ ఢిల్లీ హైకోర్టులో అల్లు అర్జున్ దావా వేశారు. శుక్రవారం జస్టిస్ తుషార్ రావు కమిటీ నేతృత్వంలో ఈ కేసు విచారణకు రానుంది. ఇదే అంశంలో ఇప్పటికే చిరంజీవి , మోహన్ లాల్ , నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్, పవన్ కల్యాణ్, ఐశ్వర్య రాయ్, తదితరులు తమ వ్యక్తిత్వ హక్కులను కాపాడాలంటూ కోర్టును కోరిన సంగతి విదితమే. ఈ కేసులలో సినీ ప్రముఖల ప్రైవసీ హక్కులను రక్షించకపోతే వారికి సరిదిద్దలేని నష్టం జరుగుతుందని న్యాయస్థానం స్పష్టం చేస్తూ తీర్పు ఇచ్చింది.

# నిరుద్యోగులకు వరం..

# పోలవరం జాబ్ మేళా!

## -107 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన - ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





పోలవరం:ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం)

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం బర్రింకలపాడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారీ జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ జాబ్ మేళాకు నియోజకవర్గ నలుమూలల నుండి సుమారు 205 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వివిధ ప్రముఖ ప్రైవేట్ సంస్థలు నిర్వహించిన ఇంటర్వ్యూలలో అభ్యర్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. తుది ఎంపికలో 107 మంది అభ్యర్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన యువతకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్వయంగా అపాయింట్మెంట్ లెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "గ్రామీణ ప్రాంత యువతకు పట్టణ ప్రాంతాలకు సమానంగా అవకాశాలు కల్పించాలన్నదే మా సంకల్పం. యువత ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని, తమ కెరీర్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలి." అంతేకాకుండా త్వరలో మరిన్ని ఉపాధి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు. చేతికి నియామక పత్రాలు అందడంతో అభ్యర్థులు మరియు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు రాజకీయ ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు: అలాగే అధికారులు ఎంపీడీవో వెంకటలక్ష్మి, ఎమ్మార్వో వెంకటేశ్వరరావు, డిటి పెద్దరాజు, ఏపిఎం, ఏపిడి.మరియు జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, బుచ్చిరాజు, నాలి శ్రీనివాస్, జిల్లా సంయుక్త కార్యదర్శి మద్ద తేజ,దుగ్గిన శ్రీనివాస్, చిర్రి కృష్ణయ్య, మన్నీడి సాయిబాబా, గురజాల వెంకటేశ్వరరావు, పదం వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి రాజకీయ దురుద్దేశ విమర్శలు

## - వాటిని పట్టించుకోమన్న అయ్యన్న పాత్రుడు

అరకులోయ,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలో వెలసిన శ్రీ శాంతామణి దేవి పండుగ వేడుకల్లో రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. సకుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న ఆయన, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపై అయ్యన్నపాత్రుడు తనదైన శైలిలో స్పందించారు. రాష్ట్ర ఖజానా మొత్తాన్ని కేవలం అమరావతిపైనే ఖర్చు చేస్తున్నారని వైసీపీ చేస్తున్న విమర్శలను స్పీకర్ తోసిపుచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. అందరి సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యం. ఇలాంటి పవిత్రమైన పుణ్యక్షేత్రంలో వైసీపీ నేతల గురించి మాట్లాడటం ఇష్టం లేదు. వారి గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. రాజకీయ దురుద్దేశంతో చేస్తున్న విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు' అని అన్నారు.

# తేజస్వీ వ్యాఖ్యలను తొలగించేలా చేయండి

## కిషన్ రెడ్డిని కోరిన మంత్రి పొన్నం

## లోక్‌సభలో మాట్లాడిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోలేం

## మంత్రి పొన్నం లేఖపై డిజిపి శివధర్ రెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవమానించే విధంగా భాజపా ఎంపీ తేజస్వీ సూర్య పార్లమెంట్‌లో మాట్లాడారని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చడం సరికాదన్నారు. తేజస్వీ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఇందుకు లోక్‌సభ స్పీకర్‌ను ఒప్పించాలని ఆయన కోరారు. ఎంపీ విషయంలో చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డికి మంత్రి లేఖ రాశారు. ఈ లేఖపై డీజీపీ స్పందించారు. చట్టసభల్లో మాట్లాడిన అంశాలపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు ఉండదని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తేజస్వి మాట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు మౌనంగా ఉన్నారని మంత్రి మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్తాన్ విభజనతో పోల్చడం సరికాదన్నారు. ఎంపీపై చర్యలు తీసుకోవాలని డీజీపీ శివధర్‌రెడ్డిని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై చర్చలో ఎంపీ తేజస్వి సూర్య పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజనను ప్రస్తావిస్తూ.. బ్రిటీష్ వాళ్లు చేసిన భారత్- పాకిస్తాన్ విభజనకంటే దారుణంగా ఆంధప్రదేశ్ నుంచి తెలంగాణను వేరే చేశారంటూ ఎంపీ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ విభజనపై ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి.

# అనకాపల్లి జిల్లాలో అర్ధరాత్రి స్వల్ప భూప్రకంపనలు

అనకాపల్లి,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

అనకాపల్లి జిల్లాలో అర్ధరాత్రి సమయంలో స్వల్ప భూప్రకంపనలు సంభవించాయి. గురువారం రాత్రి 12 గంటల 30 నిమిషాల సమయంలో కొన్ని సెకన్ల పాటు ఈ ప్రకంపనలు సంభవించినట్లు అనకాపల్లి ప్రజలు చెబుతున్నారు. దీంతో ఒక్కసారిగా ప్రజల్లో భయాందోళన ఏర్పడింది. అనకాపల్లి పట్టణం పరిసర ప్రాంతాలతో పాటు సమీప గ్రామాల్లో కూడా ప్రకంపనల ప్రభావం కనిపించినట్లు సమాచారం. ఇళ్లలోని కొన్ని సామాగ్రి స్వల్పంగా కదిలినట్లు స్థానికులు తెలిపారు. కొంతమంది నిద్రలో ఉండగానే మంచాలు, ఫర్నిచర్ స్వల్పంగా కంపించినట్లు చెప్పారు. ప్రకంపనలు తక్కువ స్థాయిలో ఉండటంతో ఎలాంటి ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదని సమాచారం. అయితే అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో ప్రజలు ఇళ్ల బయటకు వచ్చి పరిస్థితిని గమనించారు. ఇప్పటివరకు ఈ భూప్రకంపనలపై అధికారికంగా ఎలాంటి నమోదు కాలేదని తెలుస్తోంది. భూకంప పరిశీలనా కేంద్రాల నుంచి కూడా ఇంకా స్పష్టమైన సమాచారం వెలువడాల్సి ఉంది. ఈ ఘటనపై అధికారులు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం.

# భీమిలి వద్ద కారు బోల్తా .. నలుగురికి గాయాలు

భీమిలి,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

విశాఖ జిల్లా భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం అర్ధరాతి ఓ కారు బోల్తా పడింది. భీమిలి బీచ్ రహదారి మీదుగా వేగంగా వస్తున్న కారు.. కే.నగరపాలెం జంక్షన్ వద్ద అదుపుతప్పి టెలిఫోన్ స్తంభాన్ని ఢీకొంది. కారు బోల్తా పడటంతో ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యింది. అందులోని నలుగురు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు.

# మద్యం కేసులో వాసుదేవరెడ్డికి బెయిల్

విజయవాడ,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఏ2 నిందితుడు వాసుదేవ రెడ్డికి ఏసీబీ కోర్టు శుక్రవారం)బెయిల్ మంజూరు చేసింది. షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. 2, 4 సోమవారాల్లో విచారణ అధికారుల ఎదుట హాజరవ్వాలని, పాస్‌పోర్ట్ సరెండర్ చేయాలని, లక్ష చొప్పున ఇద్దరు పూచీకత్తులు ఇవ్వాలని ఆదేశించింది. ఇదే కేసులో మరో నిందితుడు ప్రణయ్ ప్రకాశ్ బెయిల్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు డిస్మిస్ చేసింది. ఇదే కేసులో మరో ముగ్గురు నిందితులు ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్ప, కృష్ణమోహన్ రెడ్డిల రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై విచారణ పూర్తి చేసింది. ఈ తీర్పును ఏప్రిల్ 24వ తేదీకి ఏసీబీ కోర్టు వాయిదా వేసింది.

# ఏప్రిల్ 2026 మొదటి విడత గృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉండాలి

## - కలెక్టర్ డా. సత్య శారద





**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం న్యూస్)**

వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం ఎంపీడీవోలు, ఇందిరమ్మ డి.ఇ.ఏ.ఇ.లతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) వై.వి. గణేష్, జడ్పీ సీఈవో, ఇందిరమ్మ నోడల్ ఆఫీసర్, ఇన్‌చార్జ్ పీడీ హౌసింగ్ రామ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు స్థితి గతులను సమగ్రంగా పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, అర్హులైన లబ్ధిదారులకు సమయానికి ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.
ప్రతి పనిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, నిర్మాణ నాణ్యతలో ఎటువంటి రాజీ పడకూడదని ఆదేశించారు.ఏప్రిల్ 20 నుండి 26 వరకు మొదటి విడత గృహ ప్రవేశాల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధంగా ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు.లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.సమస్యలు ఉన్నట్లయితే గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను సమయానికి పూర్తి చేసి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత మండలాల ఎంపీడీవోలు, ఇందిరమ్మ హౌసింగ్ డి.ఇ., ఏ.ఇ.లు పాల్గొన్నారు.

# సమాఖ్య స్ఫూర్తిని దెబ్బ తీసే ప్రయత్నాలు విఫలం

## - ఇది ప్రజాస్వామ్యానికి విజయమన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం న్యూస్)**



దేశ సమాఖ్య స్ఫూర్తిని ప్రభావితం చేసేలా హడావిడి గా తీసుకువచ్చిన రాజ్యాంగ సవరణ ప్రతిపాదన చివరికి వెనక్కి తగ్గడం ప్రజాస్వామ్య విజయమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ వంటి అంశాలను ముందుకు తెచ్చి రాష్ట్రాల మధ్య అగాధం సృష్టించే ప్రయత్నం చేసిన అధికార కూటమికి కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి సమర్ధ వంతంగా సమాధానం ఇచ్చిందని ఎంపీ తెలిపారు.ప్రాంతీయ సమతౌల్యాన్ని దెబ్బతీసే విధంగా తీసుకు వచ్చిన ప్రతిపాదనలపై ప్రతిపక్షం ఏకతాటిపై నిలబడి ప్రజాస్వామ్య విలువలను కాపాడిందని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు.

# ఆనాడు కులగణను ఎందుకు వ్యతిరేకించారు

## - ఏప్రిల్ 17 కాంగ్రెస్ ఏమేం చేసిందో గుర్తు చేసుకోవాలి- రాహులు÷- వ్యాఖ్యలపై మండిపడ్డ నిశికాంత్ దుబె

**న్యూఢిల్లీ,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)**

పార్లమెంట్ సమావేశాల్లో రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై జార్ఖండ్ బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబె విమర్శలు గుప్పించారు. కులగణనను కాంగ్రెస్ గతంలో వ్యతిరేకించిందన్నారు. కులాల ఆధారంగా జనగణన దేశాన్ని విభజిస్తుందని నాడు హస్తం పార్టీ వాదించిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, లేకపోయినా కులగణన నిర్వహణ ఎప్పటికీ సాధ్యం కాదని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చెప్పారని ఆయన గుర్తుచేశారు. ఇక ఏప్రిల్ 17 గురించి రాహుల్ చేసిన వ్యాఖ్యలపై విమర్శనాస్త్రాలు సంధించారు నిషికాంత్. 'ఏప్రిల్ 17 గురించి రాహుల్ గొప్పగా చెబుతున్నారు. 1987లో బోఫోర్స్ కుంభకోణం వెలుగు చూసింది ఆ రోజేగా. అదే రోజునే సీతారామ్ కేసరి నుంచి సోనియా గాంధీ పదవి లాక్కున్నారు. 1999లో వాజ్‌పేయీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పడగొట్టింది కూడా ఇదే తారీఖునే. మహిళలకు రిజర్వేషన్లు ఇస్తుంటే రాహుల్ తట్టుకోలేకపోతున్నారు. రాహుల్ ప్రసంగం పీసీ సర్కార్ మ్యాజిక్ షోలా సాగింది. మహిళా బిల్లు గురించి రాహుల్ మాట్లాడలేదు. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు' అని నిషికాంత్ దూబె అన్నారు.

# భాజపా ఎంపీ వ్యాఖ్యల ను నిరసిస్తూ ప్లకార్డులతో వరంగల్ ఎంపీ

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం న్యూస్)**

భాజపా ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని భారత్ పాకిస్థాన్ విభజనతో పోల్చిన వ్యాఖ్యలను తీవ్రంగా నిరసిస్తూ, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ మకర ద్వారం వద్ద కాంగ్రెస్ ఎంపీలతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీలు ఫ్లాకార్డులను ప్రదర్శిస్తూ బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "బీజేపీ క్షమాపణలు చెప్పాలి", "తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించాలి" అంటూ నినాదాలతో పార్లమెంట్ ప్రాంగణం మార్మోగింది. భాజపా ఎంపీ తేజస్వీ సూర్య తో పాటు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు.
ధర్నాలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య వమాట్లాడుతూ.. దశాబ్దాల ఉద్యమం, ఎన్నో బలిదానాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని భారత్ పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత దుర దృష్ట కరమని, ఇది తెలంగాణ ప్రజల మనో భావాలను తీవ్రంగా దెబ్బ తీసిందని మండిపడ్డారు. రాజకీయంగా కాంగ్రెస్‌కు నష్టం తెలిసినా, సోనియా గాంధీ పెద్ద మనసుతో తెలంగాణ రాష్ట్రాన్ని




ఇచ్చారని ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు. బీజేపీ నేతలు తెలంగాణ పట్ల నిరంతర వ్యతిరేక ధోరణి కొనసాగిస్తున్నారని, 'బ్లాక్ డే' వంటి వ్యాఖ్యల ద్వారా ప్రజల భావోద్వేగాలను అవమానిస్తున్నారని విమర్శించారు. తేజస్వీ సూర్య తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు.

# తేజస్వీ వ్యాఖ్యలపై బిఆర్ఎస్ సీరియస్

## - ఢిల్లీలో ఫిర్యాదు చేసిన మాజీమంత్రి శ్రీనివాసగౌడ్

**న్యూఢిల్లీ,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)**

బీజేపీ యువ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ తేజస్వి సూర్య పార్లమెంటులో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ దుమారం రేపుతున్నాయి. తెలంగాణ ఏర్పాటును పాకిస్థాన్ విభజనతో పోల్చారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ అంశంపై ఆయన ఢిల్లీలో పోలీసులకు ఫిర్యాదు చేసారు. లోక్‌సభ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో తేజస్వి సూర్య చిక్కుల్లో పడ్డారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారంటూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆయనపై ఢిల్లీలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ ఫిర్యాదు నమోదైంది. ఈ సందర్భంగా ఆయన ఎంపీ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ విభజన పక్రియను పాకిస్థాన్ ఏర్పాటుతో లేదా దేశ విభజనతో పోల్చడం అత్యంత హేయమని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. వందలాది మంది బలిదానాలు, దశాబ్దాల పోరాటం తర్వాత సిద్ధించిన తెలంగాణను ఇలా అవమానించడం రాష్ట్ర ప్రజల భావాలను గాయపరచడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటు వేదికగా ఓ బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, ఓ రాష్ట్రం పట్ల ఇంతటి వివక్షతో మాట్లాడటం సరికాదని విమర్శించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచిన తేజస్వి సూర్యపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ గౌడ్ పోలీసులను కోరారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఓ చారిత్రక ఘట్టాన్ని తక్కువ చేసి చూపడం రాజ్యాంగ విరుద్ధమని వాదించారు. 'తెలంగాణ అంటే పోరాటాల గడ్డ' అని.. అలాంటి పవిత్రమైన ఉద్యమ ఫలితాన్ని పాకిస్థాన్‌తో పోల్చడం తేజస్వి సూర్య అజ్ఞానానికి పరాకాష్ట అని ధ్వజమెత్తారు. ఆయన వెంటనే తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై తెలంగాణ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. సామాజిక మాధ్యమాల్లో కూడా ఎంపీ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు.

# భర్త హత్యకు రూ..5 లక్షల సుపారీ

## - హత్య చేసి వీడియో తీసిన కిరాయి హంతకులు - ప్రియుడు తమ్ముడుతో కలిసి భర్తను అంతం చేసిన ఇల్లాలు - మిస్సింగ్ కేసులు విస్తీ పోయే నిజాలు
## - భార్య సహా ఐదుగురుని అరెస్టు చేసిన పోలీసులు
## - భర్తను చంపాక తగలబెట్టి బొక్కలను వాగులో పారేసిన భార్య

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**ఏప్రిల్ 17 (ప్రజా వీక్షణం న్యూస్)**

హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో ఇటీవల అదృశ్యమైన మడికొండ సుమన్ భరత్ (38) ఉదంతం విషాదాంతమైంది తన భర్తను అడ్డు తొలగించు కోవాలని భార్యా తన ప్రియుడు తమ్ముడు తో కలిసి కిరాయి హంతకులతో చేయించుకున్న పక్కా ప్లాన్ హత్యగా పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో మృతుడి హత్యకు గురైన సుమన్ భరత్ భార్యను సహా ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వివరాలను వెల్లడించిన పరకాల ఏసిపి సతీష్ బాబు సిఐ క్రాంతి కుమార్.
వివాహేతర సంబంధం కారణము
పోలీసుల కథనం ప్రకారం పరకాలకు చెందిన సుమన్ భరత్ కు 2012లో లావణ్య తో వివాహమైంది వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు అయితే లావణ్య కు అదే పట్టణానికి చెందిన ఇమ్మడి నరేష్ తో ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది ఈ విషయంలో భరత్ తరచూ భార్యను వేధించేవాడు దీంతో భర్తను వదిలించుకోవాలని నిర్ణయించుకున్న లావణ్య తన తమ్ముడు పెండాల రాజు ప్రియుడు నరేష్ లతో కలిసి కుట్ర పన్నింది ఐదు లక్షల సుపారి, మద్యం తాగించి హత్య చేయించింది ములుగు జిల్లా గోవిందరావు పేటకు చెందిన చిరు శెట్టి వెంకటేశ్వర్లకు సుమన్ భరత్ ను చంపేందుకు ఐదు లక్షల సుపారీ ఇచ్చారు. ఇందుకోసం లావణ్య తన బంగారాన్ని తాకట్టు పెట్టి డబ్బులు సమకూర్చింది పథకం ప్రకారం ఈ నెల మూడవ తేదీన సుమన్ భరత్ను మద్యం ఆశ చూపి ములుగుకు పిలిపించారు అక్కడ వెంకటేశ్వర్లు భూక్య రాకేష్ కలిసి మద్యం తాగించి సుమన్ మత్తులో ఉన్నప్పుడు బీరు బాటిళ్లతో తలపై కొట్టి చంపేశారు అనంతరం పెట్రోల్ పోసి మృతదేహాన్ని తగలబెట్టారు భయానక విషయం ఏంటంటే నిందితులు సుమన్ ను చ ం ప ు త ు న్న ప్ప ు డ ు, తగలబెడుతున్నప్పుడు వీడియోలు తీసి లావణ్యకు చూపించారు




ఆధారాలు లేకుండా చేసే ప్రయత్నం హత్య జరిగిన మురుసటి రోజు నిందితుడు వెంకటేశ్వర్లు కాలిపోయిన సుమన్ నాస్తికలను ఒక సంచిలో వేసి సమీపంలోని దయ్యాల వాగులో పారేశాడు అటు లావణ్య ఏమి తెలియనట్లు పరకాలలోని తన అత్తగారి ఇంటికి చేరుకుంది ఏప్రిల్ 8న సుమన్ తండ్రి సాంబయ్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసుగా దర్యాప్తు ప్రారంభించిన పరకాల పోలీసులు సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను పట్టుకున్నారు.
నిందితుల అరెస్టు సామాగ్రి స్వాధీనం పోలీసులు నిందితులు చూపిన సంఘటన స్థలంలో కాలిపోయిన సిగరెట్ పీకలు బూడిద అస్తికలల స్వాధీనం చేసుకున్నారు నిందితుల వద్ద నుంచి వివిధ కంపెనీలకు చెందిన ఆరు మొబైల్ ఫోన్లను సేవ్ చేశారు
అరెస్ట్ అయిన నిందితులు
1) మడికొండ లావణ్య (భార్య)
2) ఇమ్మడి నరేష్ (ప్రియుడు)
3) పెండాల రాజు (లావణ్య తమ్ముడు)
4) చిరంశెట్టి వెంకటేశ్వర్లు (కిరాయి హంతకుడు)
5) ఓకే రాజేష్ (సహకరించిన వ్యక్తి)
నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
18 శనివారం, ఏప్రిల్ 2026
9
www.prajaveekshanam.in

# బిజెపి ఎంపిలకు విప్ జారీ ఢిల్లీలోనే ఉండాలని ఆదేశం

న్యూఢిల్లీ,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లుపై కౌంటింగ్ సందర్భంగా బీజేపీ ఎంపీలకు మూడు లైన్ల విప్ జారీ చేసింది పార్టీ అధిష్ఠానం. ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించింది. ఈ విప్ ద్వారా బెంగాల్, తమిళనాడు ఎన్నికల ప్రచారంలో ఉన్న సభ్యులను కూడా ఢిల్లీకి రప్పించినట్టు తెలుస్తోంది. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కీలక బిల్లుల ఆమోదం కోసం హైకమాండ్ అన్ని ఏర్పాట్లు చేసినట్టు సమాచారం. బీజేపీ ఎంపీలందరూ తప్పనిసరిగా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు హాజరుకావాలని 'త్రీ-లైన్ విప్'లో పేర్కొంది హైకమాండ్. ప్రభుత్వం కొన్ని కీలకమైన బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించే అవకాశం ఉన్నందున.. సభ్యులంతా సభకు హాజరై ప్రభుత్వానికి మద్దతు తెలపాలంది. కేంద్ర మంత్రులతో సహా ఎంపీలందరూ సభలోనే ఉండాలని, ఈ విషయంలో ఎవరికీ మినహాయింపు ఉండదని స్పష్టం చేసింది.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

## లోయలో పడ్డ వ్యాన్: పదిమంది దుర్మరణం

చెన్నై,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

తమిళనాడులో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వ్యాన్ లోయలో పడ్డ ఘటనలో 10 మంది చనిపోగా.. మరి కొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. కోయంబత్తూరు జిల్లాలోని వాల్పరై ఘాట్ రోడ్డులో ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం కొండ ప్రాంతంలో ప్రయాణిస్తున్న ఓ వ్యాన్ అదుపుతప్పింది. వేగంగా వెళ్లి లోయలో పడిపోయింది. పైనుంచి కిందపడ్డంతో వ్యాన్ నుజ్జునుజ్జయింది. వ్యానులో ఉన్న పది మంది అక్కడికక్కడే చనిపోయారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని హుటాహుటిన ఆస్పత్రికి తీసుకెళ్లారు. పోలీసులు 10 మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటకలోని యాదగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైవేపై వేగంగా దూసుకు వెళుతున్న కారు టైర్ పేలింది. ఒక్కసారిగా అదుపుతప్పిన కారు.. వేగంగా వెళ్లి బస్సును ఢీకొట్టింది. దీంతో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ మంటలు వేగంగా కారుకు వ్యాపించాయి. కారు, బస్సు మంటల్లో దగ్ధం అయ్యాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరు మంది కాలి బూడిదయ్యారు. బస్సులో ఉన్న ఇద్దరు ప్రయాణికులకు స్వల్పగాయాలు అయ్యాయి.

# రాహుల్ గాంధీ ద్వంద్వ పౌరసత్వం

## - బ్రిటన్ పౌరసత్వం కలిగి ఉన్నట్లు ఆరోపణలు
## - విచారణకు ఆదేశించిన అలహాబాద్ హైకోర్టు

న్యూఢిల్లీ,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

ద్వంద్వ పౌరసత్వం ఆరోపణలకు సంబంధించి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయాలని అలహాబాద్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై విచారణ జరపాలని అక్కడి లఖ్‌నవూ బెంచ్ ఉత్తర్వులిచ్చింది. ఈ కేసు దర్యాప్తును ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వమే స్వయంగా నిర్వహించాలని లేదంటే.. ఒక కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని పేర్కొంది. రాహుల్ గాంధీ పౌరసత్వం అంశంపై కొన్నేళ్లుగా వివాదం నలుగుతూనే ఉంది. రాహుల్ గాంధీ బ్రిటన్ పౌరుడని, భారత పౌరసత్వాన్ని రద్దు చేయాలంటూ భాజపా నేత సుబ్రహ్మణ్య స్వామి, కర్ణాటకకు చెందిన భాజపా కార్యకర్త విఘ్నేశ్ శిశిర్ డిమాండ్ చేస్తున్నారు. బ్రిటన్‌లో నమోదైన ఓ కంపెనీకి రాహుల్ గాంధీ డైరెక్టర్, సెక్రటరీగా ఉన్నారని సుబ్రహ్మణ్య స్వామి కొంతకాలంగా చెబుతున్నారు. ఆ కంపెనీ వార్షిక నివేదికలో తనను తాను బ్రిటిష్ పౌరుడిగా రాహుల్ గాంధీ పేర్కొన్నట్లు స్వామి తెలిపారు. వేరే దేశంలో పౌరుడిగా ఉన్న వ్యక్తి ఆ దేశ పౌరసత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకోవాల్సి ఉంటుందన్నారు. అలా చేయకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 9, భారతీయ పౌరసత్వ చట్టం, 1955ని ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. ఇదే అంశంపై గతంలో కేంద్రానికి కూడా లేఖ రాశారు. మరోవైపు, రాహుల్ గాంధీ పౌరసత్వానికి సంబంధించిన రికార్డులు ఉన్నాయని విఘ్నేశ్ చెబుతున్నారు. ఈ క్రమంలోనే న్యాయస్థానాలను ఆశ్రయించారు. పౌరసత్వానికి సంబంధించిన అంశాలపై నిర్ణయం తీసుకునే అధికారం తనకు లేదంటూ లఖ్‌నవూలోని ప్రత్యేక ఎంపీ/ఎమ్మెల్యే కోర్టు గతంలో శిశిర్ పిటిషన్‌ను తోసిపుచ్చింది. దాంతో అతడు అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలోనే తాజా ఆదేశాలు వెలువడ్డాయి.

# రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా అనిల్ చంద్ర పునేఠా

## - నియామకానికి గవర్నర్ ఆమోద ముద్ర

అమరావతి,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అనిల్ చంద్ర పునేఠా నియామకానికి ఆమోదం లభించింది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోద ముద్ర వేశారు. అనిల్ చంద్ర పునేఠాను ఎస్ఈసీగా నియమిస్తూ ప్రభుత్వం జీఓను విడుదల చేయనుంది. అనిల్ చంద్ర పునేఠా గతంలో రాష్ట్ర ముఖ్య కార్యదర్శిగా పని చేశారు. ప్రస్తుతం ఆయన విజిలెన్స్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గవర్నర్ ఆమోదం లభించడంతో ప్రభుత్వం అధికారిక జీఓ జారీ చేసి.. అనిల్ చంద్ర పునేఠాకు పూర్తి బాధ్యతలు అప్పగించనుంది. పంచాయతీలు, మున్సిపాలిటీలు, జిల్లా పరిషత్తుల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ నియామకం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అనిల్ చంద్ర పునేఠా ఐఏఎస్ 1984 బ్యాచ్ అధికారి. రాష్ట్రంలో వివిధ కీలక శాఖల్లో పని చేసిన అనుభవం ఆయనకు ఉంది. గతంలో కొన్ని సందర్భాల్లో ఎన్నికల సంబంధిత బాధ్యతలు కూడా నిర్వహించిన విషయం తెలిసిందే. జీఓ విడుదలైన వెంటనే అధికారికంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా అనిల్ చంద్ర పునేఠా బాధ్యతలు చేపట్టనున్నారు.

# భర్త హత్యకు రూ..5 లక్షల సుపారీ

## - హత్య చేసి వీడియో తీసిన కిరాయి హంతకులు - ప్రియుడు తమ్ముడుతో కలిసి భర్తను అంతం చేసిన ఇల్లాలు - మిస్సింగ్ కేసులు విస్తీ పోయే నిజాలు
## - భార్య సహా ఐదుగురుని అరెస్టు చేసిన పోలీసులు
## - భర్తను చంపాక తగలబెట్టి బొక్కలను వాగులో పారేసిన భార్య

హైదరాబాద్,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

తొమ్మిదేళ్ల బాలికను కాపాడిన ముగ్గురు సామాన్య పౌరులను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రశంసించారు. చిన్నారిపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న కామాంధుడిని ప్రాణాలకు తెగించి పట్టుకున్న సెజల్, గణపతి, కాశీనాథ్‌లను సీపీ సజ్జనార్ ప్రత్యేకంగా అభినందించారు. బషీర్‌బాగ్‌లోని పాత కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీపీ సజ్జనార్ ఈ ముగ్గురును శాలువాలతో సన్మానించి, ప్రశంసా పత్రాలతో పాటు నగదు రివార్డును అందజేశారు. 'వీరి సాహసం సమాజానికి ఒక గొప్ప సందేశమని ప్రశంసించారు. మహిళలు, చిన్నారుల రక్షణలో పౌరులు ఇలాగే అప్రమత్తంగా ఉంటే నేరాలను అరికట్టవచ్చని వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరూ 'ప్రజా పోలీస్'గా మారాలని సీపీ సజ్జనార్ సూచించారు. ఈ సందర్భంగా గతంలో గోల్కొండలో ఎనిమిదేళ్ల బాలికను కాపాడిన మహ్మద్ ఫిరోజ్ ఉదంతాన్ని కూడా సీపీ సజ్జనార్ గుర్తు చేశారు. ప్రజల చైతన్యమే నేర నియంత్రణలో పోలీసులకు కొండంత అండ అని అభిప్రాయపడ్డారు. సమాజంలో ఏవైనా అనుమానాస్పద ఘటనలు లేదా నేరాలు జరుగుతున్నప్పుడు భయపడకుండా ఈ మార్గాల ద్వారా పోలీసులను సంప్రదించాలని సీపీ సజ్జనార్ సూచించారు. అత్యవసర సహాయం కోసం డయల్ 100 లేదా హైదరాబాద్ పోలీస్ వాట్సాప్ నంబర్ 94906 16555లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ రమేశ్, జూబ్లీహిల్స్ ఎస్ఐ సోమ శేఖర్ తదితరులు పాల్గొని సాహస యువతను అభినందించారు. ఈ నెల 14వ తేదీన సెజల్ తన స్నేహితుడు గణపతితో కలిసి యూసుఫ్‌గూడ నుంచి మాదాపూర్ వైపు బైక్‌పై వెళ్తుండగా, జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ - 10 సమీపంలో ఓ హృదయ విదారక దృశ్యాన్ని గమనించారు. ఓ వ్యక్తి చిన్నారితో అత్యంత అసభ్యకరంగా



ప్రవర్తిస్తున్నాడు. ఆ బాలిక కళ్లలో కనిపించిన భయం సెజల్, గణపతిలను కదిలించింది. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వారు నిందితుడిని అడ్డుకున్నారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న కాశీనాథ్, నారాయణలు కూడా తోడవడంతో నిందితుడు తప్పించుకోలేకపోయాడు. వెంటనే డయల్ 100కు కాల్ చేసి నిందితుడిని పోలీసులకు అప్పగించారు. పోలీసుల విచారణలో నిందితుడు యూసఫ్‌గూడకు చెందిన జావీద్ అని గుర్తించారు. బాలిక తల్లిదండ్రులు కూలీ పనులకు వెళ్లిన సమయాన్ని ఆసరాగా చేసుకున్న నిందితుడు, ఐస్‌క్రీమ్ కొనిస్తానని ఆ చిన్నారిని బైక్‌పై తీసుకెళ్లాడు. నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి లైంగిక వేధింపులకు గురిచేశాడు. నిందితుడిపై జూబ్లీహిల్స్ పోలీసులు పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

# ప్రతిష్టకు భంగం కలిగేలా పోస్టులు పెడితే ఎలా?

## - సజ్జల భార్గవరెడ్డిపై హైకోర్టు ఆగ్రహం

అమరావతి,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

ఇతరుల గౌరవ ప్రతిష్ఠలను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వైసీపీ సోషల్ మీడియా మాజీ ఇన్‌చార్జ్ సజ్జల భార్గవ్ రెడ్డి , ఇతర నిందితులది అనాగరిక, ఆటవిక ప్రవర్తన అని ఆగ్రహించింది. ఈ క్రమంలో భార్గవ్ రెడ్డిపై న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తనపై జారీ చేసిన ఎల్ఓసీని రద్దు చేయాలని కోరుతూ సజ్జల భార్గవ్ రెడ్డి వేసిన పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రుల కుటుంబ సభ్యుల ప్రతిష్ఠకు భంగం కలిగించే పోస్టులు ఎలా పెడతారని న్యాయస్థానం ప్రశ్నించింది. వాక్ స్వాతంత్రం, భావవ్యక్తీకరణ స్వేచ్ఛకు పరిమితులు ఉన్నాయని హైకోర్టు స్పష్టం చేసింది. దర్యాప్తును సక్రమంగా చేసి నిందితులకు శిక్షపడేలా చేయాలని పోలీసులను ఆదేశించింది. దర్యాప్తునకు సహకరించాలని పిటిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. కోరినప్పుడు విచారణకు హాజరు అవుతానని అఫిడవిట్ వేయాలని న్యాయస్థానం ఆదేశించింది. ఎల్ఓసీని రీ కాల్ చేయాలని అన్నమయ్య జిల్లా ఎస్పీకి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అభ్యర్థన వచ్చిన వెంటనే ఎల్ఓసీని రద్దు చేయాలని ఇమిగ్రేషన్ అధికారులకు ఏపీ హై కోర్టు ఆదేశించింది.

# తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని శవం

## - మూడు నెలలుగా పడివుండడంతో కుళ్లిన దేహం
## - స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు

హైదరాబాద్,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

హైదరాబాద్‌లోని నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యంత విషాదకరమైన ఘటన వెలుగులోకి వచ్చింది. జేకే కాలనీలోని ఓ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించడం స్థానికంగా పెను సంచలనం సృష్టించింది. మూడు నెలలుగా తాళం వేసి ఉన్న ఇంట్లో శవం దొరకడం అనేక అనుమానాలకు తావిస్తోంది. జేకే కాలనీలోని ఓ ఇంట్లో గతంలో ఒక వ్యక్తి అద్దెకు ఉండేవారు. అయితే, గత మూడు నెలలుగా ఆ ఇంటికి తాళం వేసి ఉంది. అ÷-దదెదారు కనిపించకపోవడం, కనీసం ఇంటి యజమానికి అ÷-దదె కూడా చెల్లించకపోవడంతో యజమానికి అనుమానం వచ్చింది. ఇంటి యజమాని వచ్చి తాళం విరగ్గొట్టి లోపలికి వెళ్లి చూడగా, ఇల్లు మొత్తం దుర్వాసనతో నిండిపోయింది. లోపలికి వెళ్లి వెతకగా, వంటగదిలోని కిచెన్‌లో కింద గుర్తు తెలియని వ్యక్తి శవం కనిపించింది.సమాచారం అందుకున్న వెంటనే నేరేడ్‌మెట్ పోలీసులు క్లూస్ టీమ్‌తో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి ఉండటంతో, అది పురుషుడిదా లేక మహిళదా అనేది కూడా ప్రాథమికంగా గుర్తించలేనంత దారుణంగా ఉంది. శవం కిచెన్ బండ కింద ఉంచడాన్ని చూస్తే, ఇది ఓ పక్కా ప్లాన్ ప్రకారం జరిగిన హత్య అయి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఎవరైనా చంపి అక్కడ దాచిపెట్టారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. గతంలో ఆ ఇంట్లో నివసించిన వ్యక్తి ఎవరు..?, అతను ప్రస్తుతం ఎక్కడ ఉన్నారు? అనే వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కాలనీలో ఉన్న సీసీటీవీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. గత మూడు నెలల్లో ఆ ఇంటికి ఎవరెవరు వచ్చారనే అంశంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. జనసంచారం ఉండే కాలనీలో, అది కూడా మూడు నెలల పాటు ఇంట్లో శవం ఉండటం స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది.

# విమానాశ్రయ పరిధిలో నాయిస్ జోన్ ఎత్తివేత

## - నిబంధనలు సడలించిన తెలంగాణ ప్రభుత్వం
## - రియల్ వ్యాపారులకు వరం కానున్న జివో 168

హైదరాబాద్,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)

హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వంటి విమానాశ్రయాల పరిసరాల్లో భవన నిర్మాణాలపై ఉన్న ఆంక్షలను సవరిస్తూ తెలంగాణ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. తెలంగాణ బిల్డింగ్ రూల్స్ 2012లో మార్పులు చేస్తూ జీవోఎంఎస్ నంబర్ 168 ద్వారా సవరణలను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ విమానాశ్రయాల పరిసర ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు సంబంధించి కీలక ఉత్తర్వులను జారీ చేసింది. ఎయిర్‌పోర్ట్ నాయిస్ జోన్ నిబంధనలలో మార్పులు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి, సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగపడనుంది. ÷ుమానాల రాకపోకల వల్ల కలిగే శబ్ద కాలుష్యం దృష్ట్యా, గతంలో నిర్మాణాలపై కఠినమైన నియంత్రణలు ఉండేవి. అయితే, మారుతున్న పట్టణాభివృద్ధి అవసరాలు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. నాయిస్ జోన్ ప్రభావిత ప్రాంతాల్లో నిర్మాణ అనుమతులపై ప్రభుత్వం ఇప్పుడు మరింత స్పష్టతనిచ్చింది. నాయిస్ జోన్ కిందకు వచ్చే ప్రాంతాల్లో భవనాల ఎత్తు, రకానికి సంబంధించి గతంలో ఉన్న కొన్ని అడ్డంకులను తొలగించారు. విమానాల శబ్దం వల్ల నివాసితులకు ఇబ్బంది కలగకుండా, భవన నిర్మాణంలో ధ్వని నిరోధక ప్రమాణాలను పాటించడాన్ని తప్పనిసరి చేసే అవకాశం ఉంది. ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, రియల్ ఎస్టేట్ వృద్ధికి ఆటంకం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏయే ప్రాంతాల్లో ఎలాంటి భవనాలు నిర్మించవచ్చో స్పష్టమైన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. ఈ ఉత్తర్వుల వల్ల ఎయిర్‌పోర్ట్ సమీపంలోని ప్రాంతాల్లో భూముల విలువ పెరగడంతో పాటు, నిర్మాణ రంగంలో పారదర్శకత పెరుగుతుంది. నిబంధనల్లో స్పష్టత రావడం వల్ల మున్సిపల్ అధికారుల వద్ద ప్లాన్ అప్రూవల్స్ త్వరగా పొందే అవకాశం ఉంది. గతంలో నాయిస్ జోన్ పరిధిలో ఏ నిర్మాణం చేపట్టాలన్నా అనేక సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యేవి. తాజా సవరణలతో ఆ సమస్యలు తొలగిపోనున్నాయి. శంషాబాద్, పరిసర ప్రాంతాల్లో కొత్త వెంచర్లు, బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి ఈ జీవో మార్గం సుగమం చేస్తుంది. విమానాశ్రయ పరిసరాల నియంత్రణ, పౌర భద్రతను సమన్వయం చేస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పట్టణీకరణ వేగంగా జరుగుతున్న తరుణంలో, ఇలాంటి సవరణలు నగరం అన్ని వైపులా విస్తరించడానికి దోహదపడతాయి. భవన యజమానులు, డెవలపర్లు ఈ కొత్త జీవో ప్రకారం తమ నిర్మాణ ప్రణాళికలను రూపొందించుకోవాలని అధికారులు సూచించారు.

ప్రజావీక్షణం దినపత్రిక

# మహిళా సాధికారత కోసమే మా ప్రయత్నం

- ఉత్తర దక్షిణ పేరుతో బిభజన సరికాదు- ఈ దేశంలో అన్ని ప్రాంతాల వారికి సమాన హక్కులు
- మహిళా బిల్లును వ్యతిరేకిస్తామని చెప్పడం సరికాదు
- మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కుదరవు- డీలిమిటేషన్‌తో ఎస్సీ,ఎస్టీ సీట్లు పెరుగతాయి
- వారి సీట్ల పెపును అడ్డుకోవడం సరికాదు
- లోక్‌సభలో చర్చకు సమాధానం ఇచ్చిన అమిత్ షా

**న్యూఢిల్లీ,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)**

లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై రెండ్రోజులగా సుదీర్ఘ చర్చ జరిగింది. శుక్రవారం విపక్ష నేత రాహుల్ గాంధీ, తదితరులు మాట్లాడారు. సవరణ బిల్లును ఓడిస్తామని ప్రకటించారు. అనంతరం సభలో సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. మహిళా సాధికారత కోసమే ఈ బిల్లులను తీసుకొచ్చామని, వచ్చే ఎన్నికల్లో వీటిని అమలు చేసేలా ముందుకెళ్తున్నామన్నారు. అయితే, ఇండి కూటమి సభ్యులు దీన్ని వ్యతిరేకించారని అన్నారు. మూడు బిల్లులపై సమగ్రంగా చర్చ జరిగింది. 130 మంది ఎంపీలు తమ అభిప్రాయాలు చెప్పారు. 56 మంది మహిళా ఎంపీలు మాట్లాడారు. మహిళా బిల్లును విపక్షాలు వ్యతిరేకించాయి. ప్రస్తుత లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో భారీ వ్యత్యాసం ఉంది. ఒకచోట 39లక్షల మంది ఓటర్లు ఉంటే మరోచోట 60 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఒక ఎంపీ లక్షలాది మంది సమస్యలను ఎలా ఆలకించగలరని ఈ సందర్భంగా ప్రస్తావించారు. నియోజకవర్గాల ఓటర్ల సంఖ్యలో సమతుల్యతను సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఎంపీ తన నిధులు సమర్థంగా వినియోగించుకునేందుకు ఇది తోడ్పడుతుంది. అందుకే ఈ రాజ్యాంగ సవరణకు ఉపక్రమించామని అమిత్ షా పేర్కొన్నారు. మల్కాజ్‌గిరిలో దాదాపు 30లక్షల మందికిపైగా ఓటర్లు ఉండగా.. దిల్లీ, బెంగళూరు, గాజియాబాద్‌లో 20లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు. డీలిమిటేషన్ తర్వాత ఆయా చోట్ల రెండు సీట్లు వస్తాయి. దీనివల్ల సభ్యులకు, ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. 1972లో ఇందిరా గాంధీ ప్రభుత్వం లోక్‌సభ సీట్లను 545కు పెంచింది. ఇన్నాళ్లపాటు సీట్లు సంఖ్య పెంచకుండా అడ్డుకున్న ఘనత వారిదే అని కాంగ్రెస్‌పై అమిత్ షా విరుచుకుపడ్డారు. కాలానికి అనుగుణంగా సీట్ల సంఖ్యలోనూ మార్పు రావాలని అన్నారు. ఉత్తరాది.. దక్షిణాది.. ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అంటూ విభజన రాజకీయాలు చేస్తున్నారు. దేశమంతా ఒక్కటే. ఉత్తర, దక్షిణ బేధాలు చూపి దేశాన్ని ముక్కలు చేస్తామంటే కుదరదు. దక్షిణమే కాదు.. కేంద్రపాలిత ప్రాంతాలకు సైతం దేశంపై అంతే అధికారం ఉంటుంది. ప్రాంతాలకు అతీతంగా ఈ సభలోని సభ్యులందరికీ సమాన అధికారం ఉంటుందని అమిత్ షా పేర్కొన్నారు. మహిళా బిల్లును, డీలిమిటేషన్ బిల్లును వేరు చేస్తారా? ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం 50శాతం పెంచుతారా? అని కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. దీనికి అమిత్ షా బదులిస్తూ.. 50శాతం పెంచుతూ సవరణ తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గంట సమయం ఇస్తే బిల్లులో సవరణలు చేసుకొని వస్తామని.. బిల్లుకు మద్దతిస్తారేమో చెప్పాలని అమిత్ షా స్పష్టం చేశారు. కూటమి లక్ష్యంగా ఘాటైన విమర్శలు చేశారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మక నిర్ణయాన్ని 'ఇండి' కూటమి సభ్యులు వ్యతిరేకించడం విచారకరమని అమిత్ షా అన్నారు.మహిళా సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతు ఇవ్వకుండా అడ్డుకోవడం ఎందుకని అమిత్ షా కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాల్ని ప్రశ్నించారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన మూడు బిల్లులకు మహిళా రిజర్వేషన్ల బిల్లుతో విడదీయలేని సంబంధం ఉందని ఆయన వివరించారు. ఈ పక్రియ అంతా ఒక పద్ధతి ప్రకారం సాగుతోందని చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకించడం అంటే.. ఎస్సీ, ఎస్టీ సీట్ల పెంపును వ్యతిరేకించడమేనని అమిత్ షా అన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వ్‌డ్ సీట్ల సంఖ్య పెరగాలంటే పునర్విభజన అనివార్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం వివిధ లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్నాయని, ప్రజాస్వామ్యబద్ధంగా అందరికీ సమాన ప్రాతినిధ్యం దక్కాలంటే పునర్విభజన అవసరమని అమిత్ షా నొక్కి చెప్పారు. వచ్చే సాధారణ ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు క్షేత్రస్థాయిలో అమలు చేసేలా మోదీ



ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తోందని అమిత్ షా ప్రకటించారు. సభలో ప్రస్తుతం 56 మంది మహిళా ఎంపీలు ఉండటం శుభపరిణామమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్లకు విపక్షాలు వ్యతిరేకమనే విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తప్పుపట్టారు. వారిది మహిళా వ్యతిరేక మైండ్‌సెంట్ అన్నారు. డీలిమిటేషన్‌పై విపక్షాలు ప్రభుత్వాన్ని నమ్మాలని అన్నారు. పార్లమెంటు సభ్యుల సంఖ్యను విస్తరించేందుకు, వచ్చే ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలు చేసేందుకు ముందుకు వెళ్తున్నామని చెప్పారు. మూడు బిల్లులపై లోక్‌సభలో సమగ్రంగా చర్చ జరిగిందని, అన్ని పార్టీలు తమ వాదనలు వినిపించాయని, ఇండియా కూటమి సభ్యుల్లో చాలామంది మాట్లాడారని అన్నారు. రాజ్యాంగ సవరణ వల్ల దక్షిణ భారతదేశానికి ప్రాతినిధ్యం బలహీనమవుతుందనడంలో ఎంత మాత్రం నిజం లేదని అమిత్‌షా వివరించారు. బిల్లు ఆమోదం తర్వాత దక్షిణ భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే సభ్యులు, శాతం రెండూ పెరుగుతాయని వివరించారు. ప్రస్తుతం 543 మంది లోక్‌సభ సభ్యుల్లో దక్షిణాదిన 129 మంది ఎంపీలు ఉన్నారని, అది 195కు పెరుగుతుందని చెప్పారు. పార్లమెంటులో దక్షిణాది ప్రాతినిధ్యం పెరగడం వల్ల బలమైన గొంతు వినిపించే అవకాశం ఉంటుందని వివరించారు.

ప్రజావీక్షణం దినపత్రిక
ఎడిటర్: కె. శ్రావణ్ కుమార్

## సంపాదకీయం

# ప్రజలకు మరింత భారం కానున్న సీట్ల పెంపు !

మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై పార్లమెంటు సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. ఈ సమావేశాలకు చాలా ప్రత్యేకత ఉంది. ఎందుకంటే ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న, చట్టసభల్లో అమలుకు నోచుకుని మహిళలకు 33శాతం రిజర్వేషన్ చట్టం నారీ శక్తి వందన్ అధినియమ్ మోడీ ప్రభుత్వం అమలు చేసేందుకు పట్టుదలగా ఉంది. నిజానికి ఇది ఎన్నో ఏళ్ల కల. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యింది. ఈ క్రమంలో దేశంలో 50శాతం ఉన్న మహిళలకు రిజర్వేషన్ అన్నది హక్కుగా దక్కాల్సిందే. పురుషాధిక్యాన్ని ఎదురొడ్డి నిలబ డాలంటే వారికి రిజర్వేషన్లు ఉండాల్సిందే. అయితే ఈ విషయంలో ఇప్పటికే ఉన్న సీట్లకు అనుగుణంగా అమలు చేయకుండా లోక్‌సభ సీట్లను 816కి పెంచడం అన్నది చాలా దారుణం. ఎందుకంటే ఉన్న లోక్‌సభ, అసెంబ్లీ సీట్లతోనే దేశం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. ప్రజాప్రతినిధులకు ఇచ్చే జీత భత్యాలు, పెన్షన్లు, క్వార్టర్లు, విమాన ఖర్చులు ఇలా చెప్పుకుంటూ పోతే తడిసి మోపెడువుతున్నాయి. ఈ ఖర్చులను తగ్గించి, జీతభత్యాల్లో కోత విధించి, పెన్షన్లు తగ్గించాల్సి ఉన్నా వాటిపై ఎవ్వరూ మాట్లాడడం లేదు. ఉద్యోగులకు లేని పెన్షన్లు వీరికెందుకన్నది చెప్పడం లేదు. ఒక్కొక్కరు రెండేసి పెన్షన్లు పొందుతు న్నప్పటికీ ఘనత వహించిన మోడీ ప్రభుత్వం గుర్తించడం లేదు. దీనిగురించి చట్టసభల్లో అడిగేవారు లేరు. ఇప్పుడు ఎంపిలు, ఎమ్మెల్యేల ఖర్చులు వేల కోట్లల్లో ఉంటోంది. దీనిని మరింతగా పెంచడం కన్నా తగ్గించాలి. ఒకవేళ సీట్లు పెంచాల్సి వస్తే ఓ 50 లేదా 60 వరకు పెంచి వుంటే బాగుండేది. కనీసం ఓ 600 వరకు పెంచి, అందులో 250 మహిళలకు కేటాయిస్తే మంచిది. ప్రజాప్రతినిధుల సంఖ్యను పెంచి జనం మీద బాదే బదులు తగ్గిస్తే మంచిది. సీట్లు పెంచడం లాభం కనుక పెంచుతున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. కానీ మహిళా భివృద్ధి కోసం పాటుపడే లక్ష్యంలో మాత్రం అభినందించాల్సిందే. మహిళల విద్యకు, ఆర్థికంగా ఎదిగేందుకు ఊతమివ్వాలి. విద్యారంగంలో మహిళలకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలి. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి. ఉదారంగా వారికి రుణాలు ఇవ్వాలి. ఇవన్నీ చేస్తూనే కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో కూర్చోబెట్టడానికి అవకాశం కల్పించాలి. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్న పార్టీలు ఇవన్నీ చర్చించాలి. సీట్ల సంఖ్యను పరిమితం చేసి, జీతభత్యాలన ఎత్తేసి, పెన్షన్లను రద్దు చేసేలా చర్చ చేయాలి. కేవలం రాజకీయ లబ్ది కోసమే చేయడం అన్నది సరికాదు. బిజెపికి గత ఎన్నికల్లో కూడా మహిళా ఓటు బ్యాంకు చాలా కీలకంగా మారిందన్న గణాంకాలు ఉన్నాయి. 2014 నుంచి 2024 సార్వత్రిక ఎన్నికల్ని పరిశీలిస్తే.. మహిళల ఓట్ల వల్లే బిజెపి గెలిచిందనడంలో అతిశయోక్తి లేదు. 1998 ఎన్నికల్లో బిజెపికి మహిళా ఓటింగ్ 33 శాతం. అప్పుడు అటల్ బీహారీ వాజ్‌పేయి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్‌కి 30 శాతమే. ఆ తర్వాత మళ్లీ బిజెపికి మహిళా ఓటింగ్ తగ్గినా.. 2014 నుంచి క్రమేణా పెరుగుతోంది. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్‌కి 22 శాతం అయితే.. బిజెపికి 36 శాతం మహిళా ఓటింగ్ నమోదైందని ఎన్‌ఇఎస్ గణాంకాలే వెల్లడించాయి. అంటే మహిళలు అండగా ఉన్నందున ప్రతి విషయంలోనూ బిజెపి వారికి అనుకూల నిర్ణయాలు తీసుకోవాలి. ఇబ్బడిముబ్బడిగా ఎంపి, ఎమ్మెల్యే సీట్లు పెంచి, మహిళల కోసమే అని చెప్పడం సరికాదు. సీట్ల సంఖ్యను పెంచకుండానే వారికి 33శాతం అమలు చేయవచ్చు. విపక్షాలు కూడా ఇదే కోరుతున్నాయి. 2019లో 89.6 కోట్ల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వీరిలో 46.5 కోట్ల మంది పురుషులు, 43.1 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. 2024కి 96.8 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు 47.1 కోట్లకి చేరారు. అంటే 2019కి కంటే 2024కి నాలుగు కోట్లమంది మహిళా ఓటర్లు పెరిగారు. ఇక ఈ ఎన్నికల్లో కొత్త ఓటర్లు 2.63 పెరగగా వారిలో 1.41 కోట్ల మంది మహిళలు, 1.22 మంది పురుషుల ఓటర్లు పెరిగారు. 2019లో 12 రాష్ట్రాల్లో రికార్డు స్థాయిలో మహిళా ఓటర్లు పెరిగారు. అయితే 2024లో 36 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో 19 రాష్ట్రాల్లో మహిళా ఓటింగ్ పెరిగింది. అందువల్ల న్యాయంగా వారికి దక్కాల్సిన సీట్లను ఇవ్వాల్సిందే. అయితే అందుకోసం ఉన్న పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను భారీగా పెంచడం సరికాదు. ఇప్పుడున్న లోక్‌సభ సీట్లు 543 కాస్తా.. 816కి పెరుగుతాయని హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ సీట్ల కేటాయింపుల్లో కూడా ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకే ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉంది. లోక్‌సభ స్థానాల పరంగానూ, ఇటు రాష్ట్రాల పరంగానూ ఎంపి, ఎమ్మెల్యే సీట్లు పెరగడం ఓ రకంగా రాజకీయ పార్టీలకే తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఉండదు. ÷ాజకీయంగా మహిళలు ఎదగాలన్నది, పరిపాలనలో భాగస్వామ్యం కావాలన్న విషయంపై ఎవరికీ వ్యతిరేకత లేదు. రాజకీయాల్లో ధనబలం, కండబలం నిరోధించాలంటే మహిళలను రాజకీయాల్లోకి తీసుకుని రావాల్సిందే.ఆ విషయంలో మహిళకు ఆర్థిక స్వేచ్ఛను కూడా ఇవ్వాల్సిందే. ఆస్తిలో హక్కులు కల్పించాల్సిందే. ఒకవేళ గెలిచినా.. మహిళల్ని తమ ఆలోచనలకు తగ్గట్టుగా పనిచేయనివ్వాలి. సామాజిక, ఆర్థిక పరంగా మహిళలు చైతన్యవంతంగా ఉంటే మంచి సమాజాం ఏర్పడుతుంది. సీట్ల పెంపు వల్ల పెద్దగా ప్రయోజనం లేదు. మహిళా కోటాను అమలు చేయడం కోసం సీట్లు పెంచాలనుకోవడం సరికాదు. అందువల్ల ఉన్న సీట్లలో 33శాతం అమలు చేయడమో లేదా, ఇపుడు 542ను 200కు పెంచడమో సబబుగా ఉంటుంది. ఏకంగా 816కు పెంచడం దేశంపై ముఖ్యంగా పన్నులు కట్టే ప్రజలపై భారం మోపడమే అవుతుంది.

# తలనొప్పి తెచ్చేలా రాహుల్ ప్రసంగం

పార్లమెంట్‌ను హేళన చేసేలా ప్రవర్తన

బిజెపి ఎంపి కంగనా రనౌత్ విమర్శలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)**

లోక్‌సభలో రాహుల్ గాంధీ ప్రసంగం వినడం తలనొప్పిగా మారిందని బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ అన్నారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుపై రాహుల్ ప్రసంగం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, అసలు విషయాలను రాహుల్ పక్కనపెట్టి తన వ్యక్తిగత విషయాలు, బాల్యం ముచ్చట్లు చెప్పడం తనకు తననొప్పి కలిగించిందని అన్నారు. ఆయన ప్రసంగం ఒక న్యూసెన్స్‌లా ఉందని, స్పీకర్ కూడా పార్లమెంటరీ ప్రమాణాలకు లోబడే మాట్లాడాలని రాహుల్‌కు చెప్పారని అన్నారు. రాహుల్ ప్రవర్తన పార్లమెంటును హేళన చేసేలా ఉందని కంగనా రనౌత్ విమర్శించారు. రాహుల్ గాంధీ తన ప్రసంగంలో డీలిమిటేషన్ బిల్లుపై విమర్శలు గుప్పించారు. ఇందువల్ల మహిళా సాధికారతకు ఒరిగేదేమీ ఉండదన్నారు. దేశ ఎలక్టోరల్ మ్యాప్‌ను మార్చే ప్రయత్నమే జరుగుతోందని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇది కులగణనను బైపాస్ చేసే ప్రయత్నమేనని చెప్పారు.

# రొటేషన్‌లో మహిళలకు ప్రధాని పదవి

- కాంగ్రెస్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ సూచన

**న్యూఢిల్లీ,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)**

మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్‌పై తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ లోక్‌సభలో మాట్లాడారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 2002లో డీలిమిటేషన్ చేశారు. ప్రస్తుతం మనం 2026లో ఉన్నాం. ఇప్పుడు 2011 జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన చేస్తామంటున్నారు. 15 ఏళ్లు గడిచిపోయింది. దీనిపై ప్రజలకు ఎలా న్యాయం చేస్తారు. మహిళా రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం కాదు. కానీ, ఈ అంశాన్ని డీలిమిటేషన్‌తో లింక్ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నాం. ప్రభుత్వానికి నేను కొన్ని సూచనలు చేస్తున్నా. మంత్రిత్వ శాఖలో మహిళలకు 50 శాతం రిజర్వ్ చేయాలి.

# భారత్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం తగదు

- పాక్‌ను హెచ్చరించిన విదేశాంగ శాఖ

**న్యూఢిల్లీ,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)**

భారత అంతర్గత వ్యవహారాల్లో బయటివారు జోక్యం చేసుకోవద్దని విదేశాంగ మంత్రిత్వ శాఖ పాకిస్థాన్‌ను హెచ్చరించింది. డీలిమిటేషన్ బిల్లుపై పాకిస్థాన్ చేసిన వ్యాఖ్యలను తోసిపుచ్చింది. దేశానికి సంబంధించిన అంతర్గత విషయాల్లో చొరబడేందుకు చేసే యత్నాలను భారత్ ఎన్నటికీ సహించబోదని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జయస్వాల్ పేర్కొన్నారు. దేశంలోని పరిపాలనా, శాసనపరమైన పక్రియలకు సంబంధించిన నిర్ణయాలు సార్వభౌమత్వానికి సంబంధించిన విషయాలని.. వీటిలో ఇతర దేశాల జోక్యాన్ని సహించబోమన్నారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)లో నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు ఎన్నికల సంఘానికి అధికారం కల్పించే ఒక నిబంధన డీలిమిటేషన్ బిల్లు 2026లో ఉంది. ఈ నిబంధనపై పాకిస్థాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. భారత్ ప్రవేశపెట్టిన ఈ డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు పాక్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి తాహిర్ అంద్రాబీ పేర్కొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్ పునరుద్ధరణ

- బ్యారేజీల పునరుద్ధరణకు

కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్,ఏప్రిల్17 (ప్రజా వీక్షణం)**

కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల పునరుద్ధరణకు కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అనీ. పరిచిత్ మెహ్రా ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసింది. ఇంజినీర్లు, నిపుణులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. మూడు బ్యారేజీల మరమ్మతులకు సమన్వయ కమిటీ ఏర్పాటు చేసింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్ పనులు వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రుతుపవనాలకు ముందే జియో టెక్నికల్ పరిశీలనలు పూర్తి చేయాలని తెలంగాణ సర్కార్ సూచించింది. మే 30వ తేదీలోగా పరిశీలనలు పూర్తిచేయాలని డెడ్‌లైన్ విధించింది. రోజువారీ పురోగతి నివేదికలు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతిరోజూ సాయంత్రం 5 గంటలకు రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. సీడబ్ల్యూసీ ఎన్డీఎస్ఏ అనుమతులతో పనులు, డిజైనింగ్ పునరుద్ధరణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. రోజువారీ యాక్షన్ ప్లాన్‌తో పనులు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది.



# వాంఖడేలో 'డికాక్' విధ్వంసం..

ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ముంబైలోని వాంఖడే స్టేడియం మరోసారి పరుగుల పండగకు వేదికైంది. పంజాబ్ కింగ్స్‌తో జరుగుతున్న కీలక పోరులో ముంబై ఇండియన్స్ బ్యాటర్లు శివాలెత్తారు. ముఖ్యంగా ఓపెనర్ క్వింటన్ డికాక్ తనదైన శైలిలో విధ్వంసం సృష్టించడంతో ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 195 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది.టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్‌కు ఓపెనర్ క్వింటన్ డికాక్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. ఇన్నింగ్స్ మొదటి ఓవర్ నుంచే పంజాబ్ బౌలర్లపై విరుచుకుపడిన అతను, మైదానం నలుమూలలా బౌండరీల వర్షం కురిపించాడు. అద్భుతమైన టైమింగ్‌తో ఆడుతూ కేవలం కొద్ది బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్నాడు. మొత్తం 112 పరుగులు చేసిన డికాక్, వాంఖడే ప్రేక్షకులను తన బ్యాటింగ్‌తో ఉర్రూతలూగించాడు. డికాక్ ఒకవైపు పంజాబ్ బౌలర్లను ఊచకోత కోస్తుంటే, మరోవైపు యువ ఆటగాడు నమన్ ధిర్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. కీలక సమయంలో క్రీజులోకి వచ్చిన నమన్, 50 పరుగులతో అర్ధసెంచరీ సాధించి ముంబై భారీ స్కోరు సాధించడంలో తన వంతు సహకారం అందించాడు. వీరిద్దరి దూకుడుతో ముంబై స్కోరు బోర్డు రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో స్టార్ పేసర్ అర్షదీప్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ముంబై బ్యాటర్లు అటాకింగ్ చేస్తున్నప్పటికీ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో 3 వికెట్లు పడగొట్టి ముంబైని కొంతవరకు నియంత్రించాడు. మిగిలిన బౌలర్లలో జాన్సన్ మరియు శశాంక్ తలో వికెట్ తీసుకున్నారు. అయితే, డికాక్ సెంచరీ దాటికి పంజాబ్ బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. విజయానికి 196 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగనున్న పంజాబ్ కింగ్స్‌కు ఇది కచ్చితంగా సవాల్‌తో కూడుకున్నదే. వాంఖడే పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో సెకండ్ ఇన్నింగ్స్‌లో పంజాబ్ బ్యాటర్లు ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది. భారీ ఛేజింగ్‌ను ఎదుర్కోవడంలో పంజాబ్ ఓపెనర్ల పాత్ర కీలకం కానుంది.



# సన్ రైజర్స్ జట్టుకు గాయాల బెడద

## సీమర్ డేవిడ్ పేన్ చీలమండ గాయం

ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యే చాన్స్!? ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టును గాయాల బెడద వెంటాడుతూనే ఉంది. తాజాగా ఈ మాజీ ఛాంపియన్ కు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇంగ్లాండ్ లెఫ్ట్ ఆర్మ్ సీమర్ డేవిడ్ పేన్ చీలమండ గాయం కారణంగా ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. ఈ విషయాన్ని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా అధికారికంగా ధ్రువీకరించింది. 35 ఏళ్ల పేన్ ఈ సీజన్‌లో ఆడిన రెండు మ్యాచ్‌ల్లో రెండు వికెట్లు తీసి పర్వాలేదనిపించాడు. ముఖ్యంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. అతను త్వరగా కోలుకోవాలని టీమ్ సభ్యులు ఆకాంక్షించారు. నిజానికి ఈ సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్ ప్లేయర్లు గాయపడటం ఇది మొదటిసారి కాదు. అంతకుముందు ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ బ్రైడన్ కార్స్ చేతి గాయంతో టోర్నీ ప్రారంభంలోనే నిష్క్రమించాడు. అతని స్థానంలో శ్రీలంక ఫాస్ట్ బౌలర్ దిల్షాన్ మధుశంకను జట్టులోకి తీసుకున్నారు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఐదు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు, మూడు ఓటములతో నాలుగో స్థానంలో ఉన్న హైదరాబాద్ జట్టుకు ఈ గాయాలు ఒక పెద్ద సవాలుగా మారాయి. ప్రస్తుతం జట్టు నెట్ రన్ రేట్ ౦0.576 గా ఉంది.ఒకవైపు డేవిడ్ పేన్ దూరం అవ్వడం ఇబ్బంది కలిగించినా, మరోవైపు ఎస్ఆర్‌హెచ్ ఫ్యాన్స్‌కు ఒక అదిరిపోయే గుడ్ న్యూస్ అందింది. జట్టు రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ ఫిట్‌నెస్ టెస్ట్ క్లియర్ చేశాడు. త్వరలోనే అతను స్క్వాడ్‌తో చేరబోతున్నాడు. ఏప్రిల్ 25న జైపూర్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో జరగనున్న మ్యాచ్‌లో కమిన్స్ బరిలోకి దిగే అవకాశం ఉంది. కమిన్స్ అందుబాటులో లేని సమయంలో ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. కిషన్ సారథ్యంలో టీమ్ రెండు మ్యాచ్‌ల్లో గెలిచి తన ఉనికిని చాటుకుంది. గత సోమవారం టేబుల్ టాపర్స్ రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ అద్భుత విజయం సాధించింది. 217 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించిన ఎస్ఆర్‌హెచ్, ప్రత్యర్థిని 159 పరుగులకే కట్టడి చేసింది. అరంగేట్రం చేసిన యువ బౌలర్లు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ చెరో నాలుగు వికెట్లు తీసి రాజస్థాన్ పతనాన్ని శాసించారు. 57 పరుగుల తేడాతో గెలిచిన ఆరెంజ్ ఆర్మీ ఇప్పుడు ఫుల్ కాన్ఫిడెన్స్‌తో ఉంది. శనివారం తమ హోమ్ గ్రౌండ్ అయిన ఉప్పల్ స్టేడియంలో ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడనుంది. హోమ్ క్రౌడ్ ముందు రుతురాజ్ సేనను ఓడించి విజయ పరంపరను కొనసాగించాలని హైదరాబాద్ ప్లాన్ చేస్తోంది. సొంతగడ్డపై రాయల్స్ పై గెలుపొందడం, చెన్నైతో మ్యాచ్ కూడా సొంతగడ్డపైనే జరుగనుండటంతో ఈ విజయంపై కన్నేసింది. ఇక డబుల్ హెడర్ లో భాగంగా శనివారం రాత్రి ఈ మ్యాచ్ జరుగుతుంది. ఇప్పటికే ఈ మ్యాచ్ పై ఫుల్ క్రేజ్ ఉండగా, టికెట్లకు భారీ డిమాండ్ ఉంది.



# కోహ్లీని కాదని ప్రదీప్ సాంగ్వాన్‌ను తీసుకున్న ఢిల్లీ

టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంటే ఇప్పుడు ఒక బ్రాండ్. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు అతను వెన్నెముక. అయితే, 2008లో జరిగిన మొట్టమొదటి ఐపీఎల్ వేలంలో ఢిల్లీ డేర్‌డెవిల్స్ (ప్రస్తుత ఢిల్లీ క్యాపిటల్స్) కోహ్లీని కాదని ప్రదీప్ సాంగ్వాన్‌ను ఎంచుకోవడం అప్పట్లో పెద్ద చర్చకు దారితీసింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ఆ నిర్ణయం వెనుక ఉన్న అసలు కారణాలను వెల్లడించాడు. జట్టులో బ్యాటర్లు ఎక్కువగా ఉండటం వల్లే కోహ్లీని తీసుకోలేకపోయామని సెహ్వాగ్ స్పష్టం చేశారు. సెహ్వాగ్ మాటల ప్రకారం.. 2008లో ఢిల్లీ జట్టులో ఓపెనర్లుగా తాను, గౌతమ్ గంభీర్ ఉండేవాళ్లమని, తమ టీమ్‌లోనే శిఖర్ ధావన్, తిలకరత్న దిల్షాన్ కూడా ఉన్నారని గుర్తు చేశాడు. వారు కూడా ఓపెనర్లే అయినప్పటికీ, తాను గంభీర్ ఓపెనింగ్ చేయడం వల్ల వారిని మూడు, ఐదు స్థానాల్లో ఆడించాల్సి వచ్చేదని తెలిపాడు. నాలుగో స్థానంలో మనోజ్ తివారీ ఉండేవాడని, ఇలా టీమ్ మొత్తం టాప్ ఆర్డర్ బ్యాటర్లతో నిండిపోయిందని పేర్కొన్నాడు. ఆ సమయంలో విరాట్ కోహ్లీ కూడా టాప్ ఆర్డర్‌లోనే బ్యాటింగ్ చేసేవాడని, అతన్ని ఎక్కడ ఆడించాలో తమకు అర్థం కాలేదని సెహ్వాగ్ వివరించాడు. జట్టులో బ్యాటింగ్ విభాగం బలంగా ఉన్నా, బౌలింగ్ లో లోటు ఆ సమయంలో కనిపించిందని సెహ్వాగ్ అన్నాడు. విరాట్ కోహ్లీని టీమ్‌లోకి తెచ్చేంత ఖాళీ తమ బ్యాటింగ్ లైన్ అప్‌లో లేదని, తమకు అప్పుడు ఒక మంచి బౌలర్ అవసరం పడిందని తెలిపాడు. అందుకే కోహ్లీని వదిలేసి ఎడమచేతి వాటం పేసర్ ప్రదీప్ సాంగ్వాన్‌ను తీసుకోవాలని నిర్ణయించుకున్నామని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు. ఆ వేలంలో ఆర్‌సీబీ కోహ్లీని కేవలం రూ. 12 లక్షలకే దక్కించుకుంది. ఆ తర్వాత కోహ్లీ చరిత్ర సృష్టించడం అందరికీ తెలిసిందే. ఇక వేలం సమయంలో ఢిల్లీకి సెహ్వాగే కెప్టెన్ గా ఉండి, జట్టు మేనేజ్మెంట్ నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. మరోవైపు గత 19 ఏళ్లుగా కోహ్లీ ఒకే జట్టు తరపున ఆడుతుండటం విశేషం. ఢిల్లీ వదులుకున్న కోహ్లీ, బెంగళూరు జట్టుకు ప్రాణప్రదంగా మారాడు. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు 272 మ్యాచ్‌లు ఆడిన విరాట్ ఏకంగా 8,889 పరుగులు సాధించాడు. ఇందులో 8 సెంచరీలు, 65 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కోహ్లీ రికార్డు నెలకొల్పాడు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2026 సీజన్‌లో కూడా కోహ్లీ తన విశ్వరూపం చూపిస్తున్నాడు. ఐదు మ్యాచ్‌ల్లోనే రెండు హాఫ్ సెంచరీలతో కలిపి 228 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ రేసులో అందరికంటే ముందున్నాడు. ఒకవేళ ఆరోజు ఢిల్లీ కోహ్లీని తీసుకుని ఉంటే, ఆ టీమ్ చరిత్ర మరోలా ఉండేదని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. ఇక ఐపీఎల్ మొదలై 19 ఏళ్లు గడుస్తున్నప్పటికీ గతేడాదే ఆర్సీబీ తొలి టైటిల్ నెగ్గగా, ఢిల్లీ మాత్రం ఇప్పటివరకు రన్నరప్ తో సరిపెట్టుకుంది.

# వరల్డ్?కప్?లో మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం

భారత్ – శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన 2026 టీ20 ప్రపంచకప్ గతనెల విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నీ ఫైనల్?లో న్యూజిలాండ్?ను చిత్తుగా ఓడించి భారత్ విశ్వవిజేతగా నిలిచింది. అయితే ఈ టోర్నమెంట్ ముగిసి నెల రోజులు గడిచిన తర్వాత తాజాగా దీనిపై ఓ షాకింగ్ వార్త వెలుగులోకి వచ్చింది. టోర్నీలో న్యూజిలాండ్?తో జరిగిన మ్యాచ్?లో కెనడా మ్యాచ్ ఫిక్సింగ్?కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ మ్యాచ్?పై ఐసీసీ తాజాగా విచారణ ప్రారంభించింది.చెన్నై చెపాక్ స్టేడియం వేదికగా కెనడా – న్యూజిలాండ్ జట్ల మధ్య లీగ్ స్టేజ్?లో? మ్యాచ్ జరిగింది. ఇందులో కివీస్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి సూపర్ 8కు దూసుకొచ్చింది. అయితే ఈ మ్యాచ్?లో కెనడా మ్యాచ్ ఫిక్సింగ్?కు పాల్పడిందని ఇటీవల సీబీసీ ఓ డాక్యుమెంటరీ రూపొందించింది. ఇది ఇప్పుడు క్రికెట్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఈక్రమంలోనే కెనడా క్రికెట్ జట్టుపై ఐసీసీ అవినీతి నిరోధక విభాగం రెండు కీలక విచారణలను ప్రారంభించినట్లు ఈఎస్?పీఎన్ క్రిక్ఇన్ఫో నివేదిక పేర్కొంది. ఈ మ్యాచ్ ఛేజింగ్?లో? కివీస్ నాలుగు ఓవర్లకు 35– 2 స్కోర్?తో ఉంది. అయితే ఆ తర్వాత కెనడా కెప్టెన్ దిల్ప్రీత్ బాజ్వా వేసిన ఐదో ఓవర్?లో ఒక 'నో– బాల్', ఓ 'వైడ్' సహా 15 పరుగులు వచ్చాయి. ఆ ఓవర్ తర్వాత మ్యాచ్ స్వరూపమే మారిపోయింది. కివీస్ బ్యాటర్లు రెచ్చిపోయి ఆడాడు. ఫలితంగా కివీస్ 174 పరుగుల ఛేదనలలో 15.1 ఓవర్లలో అందుకుంది. అయితే మ్యాచ్?లో ఆ ఓవర్ టర్నింగ్ పాయింట్ అయ్యింది. ఈ క్రమంలో కెప్టెన్ బజ్వా వేసిన ఓవర్?పై అనుమానాలు మొదలయ్యాయి. మ్యాచ్?లో ఆ ఓవర్ అనుమానస్పదంగా మారిందని కెనడాకు చెందిన ఇన్వెస్టిగేషన్ కార్యక్రమం 'ది ఎఫ్త్ ఎస్టేట్' పేర్కొంది. అది నిజంగానే పేలవమైన బౌలింగా, లేక కెప్టెన్ ఉద్దేశపూర్వకంగానే అన్ని పరుగులు ఇచ్చేశాడా? అన్న అశంలో ఐసీసీ విచారణ జరుపుతోంది. ఇప్పుడు ఈ ఓవర్ విచారణ పరిధిలోకి వచ్చింది. అది నిజంగానే పేలవమైన బౌలింగా, లేక కెప్టెన్ ఉద్దేశపూర్వకంగానే అన్ని పరుగులు ఇచ్చేశాడా? దీనికి ఏదైనా 'స్పాట్ – ఫిక్సింగ్' లేదా బెట్టింగ్‌తో సంబంధం ఉందా? అనే కోణంలో విచారణ జరుపుతోంది. ఇలాంటి వ్యవహారాలపై ఎప్పటికప్పుడు స్పందించే స్థితిలో ఏసీయూ లేదని ఐసీసీ తాత్కాలిక జీఎం అండ్రూ ఎఫ్?గ్రేవ్ తెలిపారు. దీని గురించి విచారణ తర్వాతే అసలు నిజాలు తేలుతాయని పేర్కొన్నారు. అయితే ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే, 2026 టీ20 ప్రపంచ కప్ ప్రారంభానికి కేవలం మూడు వారాల ముందే బాజ్వా కెనడా జాతీయ జట్టు కెప్టెన్‌గా నియమితుడయ్యాడు.కెనడా క్రికెట్ జట్టు ప్రస్తుతం క్లిష్ట సమయాన్ని ఎదుర్కొంటోంది. ఆటగాళ్లపై వచ్చిన అవినీతి ఆరోపణలే కాకుండా, జట్టు ఎంపికలో జరిగిన అవకతవకలను వెల్లడించే ఒక టెలిఫోన్ సంభాషణ రికార్డింగ్ కూడా బయటపడింది. ఆ ఆడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. అందులో, జాతీయ జట్టులోకి కొందరు ఆటగాళ్లను పక్కాగా ఎంపిక చేయాలని తనపై ఒత్తిడి వచ్చిందని మాజీ కోచ్ ఖుర్రం చౌహాన్ పేర్కొన్నట్లు అందులో ఉంది. తనపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తులు బోర్డులోని సీనియర్ సభ్యులేనని అతను తెలిపాడు.



# హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ ఆశించిన స్థాయిలో లేదు

## హార్దిక్ పాండ్యాపై మనోజ్ తివారీ విమర్శలు

ఐపీఎల్ 2026 సీజన్లో భాగంగా ముంబై ఇండియన్స్ జట్టు వరుస పరాజయాలతో సతమతమవుతోంది. ఇప్పటివరకు ఆడిన 5 మ్యాచ్‌ల్లో కేవలం ఒకే ఒక్క విజయాన్ని నమోదు చేసిన ముంబై ఇండియన్స్.. పాయింట్ల పట్టికలో అట్టడుగు నుంచి రెండో స్థానంలో ఉంది. గురువారం పంజాబ్ కింగ్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కూడా ఘోరంగా ఓడిపోవడంతో కెప్టెన్ హార్దిక్ పాండ్యాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం మార్చి 29న కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుపై మాత్రమే ముంబై ఇండియన్స్ విజయం సాధించింది.ముంబై ఇండియన్స్ వైఫల్యాలపై మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ ఘాటుగా స్పందించారు. హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ ఆశించిన స్థాయిలో లేదని.. జట్టును ముందుండి నడిపించడంలో హార్దిక్ విఫలమవుతున్నాడని విమర్శించారు. రోహిత్ శర్మ సారథ్యంలో ముంబై జట్టు 2013 నుంచి 2023 మధ్య 5 ట్రోఫీలను గెలుచుకుందని గుర్తు చేసిన మనోజ్ తివారీ.. రోహిత్‌ను కెప్టెన్సీ నుంచి తొలగించడం ద్వారా ఫ్రాంచైజీ పెద్ద అన్యాయం చేసిందని అభిప్రాయపడ్డారు."హార్దిక్ పాండ్యా తనంతట తానుగా కెప్టెన్సీ బాధ్యతల నుంటి తప్పుకుని, తిరిగి రోహిత్ శర్మకు పగ్గాలు అప్పగించాలి" అని మనోజ్ తివారీ సూచించారు. గత రెండేళ్లుగా ముంబైకి ట్రోఫీ రాలేదని.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఈ ఏడాది కూడా అదే పునరావృతమయ్యేలా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జట్టులో ఐకమత్యం లోపించిందని, కెప్టెన్ నిర్ణయాలు సరిగ్గా లేవని ఆయన కుండబద్దలు కొట్టారు.పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ తీసుకున్న నిర్ణయాలను మనోజ్ తివారీ తప్పుబట్టారు. విధ్వంసకర బ్యాటర్ షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్‌ను కాదని, హార్దిక్ తనను తాను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు ప్రమోట్ చేసుకోవడం వల్ల జట్టు నష్టపోయిందని విమర్శించారు. అలాగే జస్ప్రీత్ బుమ్రాతో మొదటి ఓవర్ వేయించకపోవడం.. ఫామ్‌లో లేని దీపక్ చాహర్‌కు బంతిని ఇవ్వడం వంటి వ్యూహాత్మక లోపాలు ముంబై ఓటమికి కారణమయ్యాయని ఆయన విశ్లేషించారు.





ప్రజావీక్షణం దినపత్రిక



# చిరాగ్ పాశ్వాన్‌తో ఎలాంటి రిలేషన్ లేదు క్లారిటీ ఇచ్చిన నటి కంగనా రనౌత్

కంగనా రనౌత్, చిరాగ్ పాశ్వాన్ ఆ ఇద్దరూ ఇప్పుడు ఫుల్ బిజీ అయ్యారు. పబ్లిక్ ఈవెంట్స్‌లో తరుచూ కనిపిస్తున్నారు. దీంతో కొందరు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. ఆ ఎంపీలు ఇద్దరూ రొమాంటిక్ రిలేషన్‌లో ఉన్నారా అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫిల్మ్ స్టార్ , ఎంపీ కంగనా రనౌత్ క్లారిటీ ఇచ్చారు. ఆ రూమర్స్‌కు ఆమె చెక్ పెట్టారు. చిరాగ్ పాశ్వాన్ కేవలం ఫ్రెండ్ మాత్రమే అని ఆమె చెప్పారు. తమ మధ్య రొమాన్స్ లేదని కంగనా పేర్కొన్నది. తమ మధ్య చాన్నాళ్ల పరియం ఉందని, పదేళ్ల క్రితం ఇద్దరం కలిసి సినిమా తీశామని, ఒకవేళ తమ మధ్య ప్రేమాయణం సాగి ఉంటే, మాకు పిల్లలు పుట్టేవారని కంగనా రనౌత్ పేర్కొన్నది. పాశ్వాన్‌తో తన రిలేషన్ చాన్నాళ్ల నుంచి అలాగే ఉందన్నారు. ఒకవేళ తనకు రొమాన్స్ కావాలనుకుంటే, అది జరిగేదని, కానీ అలాంటిది ఏమీ లేదని, అది కేవలం ఫ్రెండ్లీ పరిచయం మాత్రమే అని, అతను కూడా ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వచ్చాడని, అందుకే తమ మధ్య పరిచయం కాస్త చనువుగా ఉంటుందని ఆమె అన్నారు. 2011లో రిలీజైన మిలే నా మిలే హమ్ చిత్రంలో కంగనా, చిరాగ్ పాశ్వాన్ కలిసి నటించారు. తన్వీర్ ఖాన్ ఆ చిత్రాన్ని డైరెక్ట్ చేశారు. ఆ తర్వాత ఇద్దరూ రాజకీయాల్లో రాణించారు. కానీ కంగనా అడపాదడపా చిత్రాల్లో నటిస్తోంది. చివరిసారి ఆమె ఎమర్జెన్సీ చిత్రంలో యాక్ట్ చేశారు.







## సంక్రాంతికి వస్తున్నాం..నాకెంతో ప్రత్యేకం

విక్టరీ వెంకటేష్ హీరోగా దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డులను సృష్టించడమే కాకుండా తాజాగా ప్రతిష్టాత్మక అవార్డును కూడా సొంతం చేసుకుంది. ముంబైలో జరిగిన ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ అవార్డుల వేడుకలో అనిల్ రావిపూడి తెలుగు విభాగంలో 'ఉత్తమ దర్శకుడు' పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కెరీర్‌లో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా అత్యంత ప్రత్యేకమైనదని తెలిపాడు. కేవలం రూ.50 కోట్ల రూపాయల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి, పెట్టిన పెట్టుబడికి ఆరు రెట్ల లాభాలను తెచ్చిపెట్టడం ఒక దర్శకుడిగా తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ఈ సినిమాకు కమర్షియల్ సక్సెస్‌తో పాటు విమర్శకుల ప్రశంసలు మరియు జాతీయ స్థాయి అవార్డు దక్కడం పట్ల అనిల్ రావిపూడి హర్షం వ్యక్తం చేశారు.

# టీవీ చుట్టూ అల్లిన పల్లెటూరి కథ

టీవీలు అప్పుడప్పుడే ఊళ్లలోకి ప్రవేశిస్తున్న 90వ దశకం నేపథ్యంలో తిమ్మరాజుపల్లి అనే పల్లెటూళ్లో జరిగే కథ ఇది. శివరాత్రి వచ్చిందంటే ఊరి వాళ్లంతా కలిసికట్టుగా చందాలేసుకుని పండగ ఘనంగా జరిపించడం.. ఆ సాయంత్రం అద్దెకి తెచ్చుకున్న టీవీలో కొత్త సినిమాలు చూసి ఆనందించడం పరిపాటి. అలాంటి ఊళ్లోకి తొలిసారి సొంతంగా ఓ టీవీ కొనుక్కుని తెచ్చుకుంటాడు రాజప్ప (ప్రదీప్ కొట్టె). ఎప్పుడైతే ఆ ఇంట్లోకి టీవీ వచ్చిందో.. అప్పటి నుంచి ఊరి వాళ్ల బుల్లితెర వినోదాలకు రాజప్ప ఇల్లు చిరునామాగా మారిపోతుంది. ఆ ఊళ్లో చిల్లర దొంగతనాలు చేస్తూ గడిపేసే సతీష్ (సాయితేజ్) కూడా టీవీ చూడటానికని వచ్చి.. రాజప్ప చెల్లి శారద (వేద జలంధర్)తో ప్రేమాయణం సాగిస్తుంటాడు. ఓసారి ఈ ప్రేమ విషయం రాజప్పకి తెలియడంతో పెద్ద గొడవ జరుగుతుంది. సతీష్‌ని తీవ్రంగా అవమానించడంతో.. 'ఏ టీవీని చూసైతే విర్రవీగుతున్నావో దాన్ని లేకుండా చేస్తాన'ని సవాల్ విసురుతాడు. సరిగ్గా అదే రాత్రి రాజప్ప ఇంట్లో టీవీ దొంగతనం జరగడంతో ఆ నింద సతీష్‌పై పడుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది? నిజంగా ఆ టీవీని ఎవరెత్తుకెళ్లారు? తనపై నింద తప్పని నిరూపించుకునేందుకు సతీష్ ఏం చేశాడు? ఊరి పెద్దలిచ్చిన రెండు వారాల గడువు లోపల ఆ టీవీని.. అసలు దొంగల్ని తను కనిపెట్టాడా? లేదా? ఈక్రమంలో తనకెదురైన సవాళ్లేంటి? అన్నది మిగిలిన కథ. ఇప్పుడు అరచేతిలోకి వినోదాలు వచ్చేశాక టీవీ ప్రాధాన్యం ఎవరికీ పెద్దగా తెలియట్లేదు కానీ.. 80-90ల తరానికి టీవీ అంటే ఓ ఎమోషన్. బుల్లితెరతో పెనవేసుకున్న అనుబంధాలు.. దాని చుట్టూ అల్లుకున్న జ్ఞాపకాలు బోలెడన్ని. ఈ 'తిమ్మరాజుపల్లి టీవీ'తో ఆ జ్ఞాపకాల్ని.. ఆ అనుబంధాల్ని మరోసారి గుర్తు చేసే ప్రయత్నం చేశాడు దర్శకుడు మునిరాజ్. మలయాళ సినిమాల్లోలా చాలా సింపుల్ లైన్‌పై నడిచే చిత్రమిది. ఈ కథ ప్రధానంగా ఓ టీవీ దొంగతనం చుట్టూ తిరుగుతుంటుంది. సింగిల్ లైన్ కథలతో ప్రేక్షకుల్ని రెండు గంటల పాటు థియేటర్లలో కూర్చోబెట్టడం అంత తేలికేం కాదు. కథలో బలమైన డ్రామా పండినప్పుడే అది సాధ్యం. ఈ విషయంలో 'తిమ్మరాజుపల్లి టీవీ' పాసైంది. దర్శకుడు ఈ కథకి ఎలాంటి కమర్షియల్ హంగులు జోడించకుండా చాలా నిజాయితీగా తెరపై ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. ఆ ఊరివాళ్ల మనస్తత్వాల్ని.. అక్కడి సంస్కృతి, సంప్రదాయాల్ని పరిచయం చేస్తూ కథని ఆరంభించిన తీరు బాగుంటుంది. నాయకానాయికల ప్రేమకథ ఎప్పుడైతే రాజప్పకి తెలుస్తుందో.. అక్కడి నుంచి కథలో సంఘర్షణ మొదలవుతుంది. ఇక తన ఇంట్లో టీవీ దొంగతనానికి గురైనప్పటి నుంచి కథ మరింత రసవత్తరంగా మారుతుంది. ఈక్రమంలో వచ్చే విరామ సన్నివేశాలు ఫర్వాలేదనిపిస్తాయి. తెరపై కనిపించేదంతా కొత్త వా÷-లళైనా ప్రేక్షకులకు అదెక్కడా ఇబ్బందిగా అనిపించదు. నాయకానాయికలతో పాటు తెరపై కనిపించే ప్రతి పాత్రా సహజమైన నటనతో గుర్తుండిపోతుంది. ఎల్లమ్మ పాత్రతో ఇచ్చిన ట్విస్ట్ ఆకట్టుకుంటుంది. దర్శకుడు తాను అనుకున్న కథని నిజాయితీగా చెప్పడంలో విజయం సాధించాడు. దీన్ని పూర్తిగా ఓ ఫ్లలెటూరిలోనే చాలా సహజంగా తెరకెక్కించారు. కిరణ్ అబ్బవరం నిర్మాతగా తొలి ప్రయత్నంలో చాలా తక్కువ బడ్జెట్‌లో ఆహ్లాదభరితమైన సినిమా చూపించగలిగారు. పాటలన్నీ కథలో భాగంగా ఉన్నాయి. నేపథ్య సంగీతం సినిమాకి మంచి ఫీల్‌ని జోడించింది. విజువల్స్ ఆకర్షణగా నిలుస్తాయి.



# త్రివిక్రమ్‌తో ఎన్టీఆర్ మరో సినిమా

ఎన్టీఆర్ వరుసగా భారీ ప్రాజెక్టులతో తన ఫ్యాన్స్‌కు ఫుల్ ట్రీట్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నాడు. ఇప్పటికే స్టార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'డ్రాగన్' అనే యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న తారక్, తన తదుపరి చిత్రాన్ని మాటల మాంత్రికుడు శ్రీనివాస్‌తో చేయనున్న విషయం తెలిసిందే. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన అరవింద సమేత వీర రాఘవ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించడంతో, ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింతగా పెరిగాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం ఆధ్యాత్మికత, కమర్షియల్ ఎలిమెంట్స్ మేళవింపుతో కూడిన విభిన్న కథాంశంతో తెరకెక్కనుంది. ముఖ్యంగా కుమారస్వామి నేపథ్యం ఉండబోతుందని, విజువల్ వండర్‌గా మలచడానికి త్రివిక్రమ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరో ఆసక్తికర అంశం టైటిల్. సోషల్ మీడియాలో వినిపిస్తున్న ప్రచారం ప్రకారం, ఈ చిత్రానికి 'గాడ్ ఆఫ్ వార్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను పరిశీలిస్తున్నారట. టైటిల్‌ను బట్టి చూస్తే, ఈసారి ఎన్టీఆర్‌ను మరింత ఉగ్రరూపంలో, శక్తివంతమైన పాత్రలో చూపించే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ రెండు సినిమాలకు సంబంధించిన కీలక అప్‌డేట్స్ రావొచ్చని ఫిలింనగర్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. ఒకే రోజు త్రివిక్రమ్ ప్రాజెక్ట్ అధికారిక ప్రకటనతో పాటు, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలోని 'డ్రాగన్' నుంచి కూడా అప్డేట్ వచ్చే అవకాశం ఉందట. ఈ డబుల్ అనౌన్స్‌మెంట్స్ ఎన్టీఆర్ అభిమానులకు నిజమైన పండుగలా మారనుండడం ఖాయం. ఒకవైపు భారీ యాక్షన్ డ్రామా, మరోవైపు ఆధ్యాత్మిక బ్యాక్‌డ్రాప్‌లో విజువల్ గ్రాండియర్ ఇలా రెండు విభిన్న జానర్లలో సినిమాలు చేయడం ద్వారా తారక్ తన గ్లోబల్ ఇమేజ్‌ను మరింత బలోపేతం చేస్తున్నాడు. మొత్తంగా ఎన్టీఆర్ తన కెరీర్‌లో అత్యంత కీలక దశలో ఉన్నాడని చెప్పాలి. వరుసగా భారీ ప్రాజెక్టులు, స్టార్ డైరెక్టర్లతో కాంబినేషన్లు, విభిన్న కథలు అన్నీ కలిసి టాలీవుడ్‌లో మరో సెన్సేషన్ సృష్టించడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇక ఈ సినిమాలు ప్రేక్షకులను ఎలా అలరిస్తాయో చూడాలి.----

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com